ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127.
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. కి 8–00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు „ 2–00
కంపెనీ టెండర్లు, కోర్టునోటీసులు, „ 4–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక సబ్స్క్రిప్షన్ ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	3–75	4–35	4–90
మూడు నెలలకు	11–00	13–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	25–50	28–50
సంవత్సరానికి	42–00	50–00	56–00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్. (ఆం.ప్ర.)

సంపుటి: 8 సంచిక 311 * సికిందరాబాద్ 20—8—1968 మంగళవారం * 6 పేజీలు: 12 పైసలు

మొరార్జీ ప్రవర్తన పట్ల అసమ్మతి తెలిపే తీర్మానం త్రోసివేత

"నమ్మకస్థుడైన సహచరుని" వదులుకోడానికి ఆస్కారం కానరాలేదని ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన



ఆగమశిల్ప సదస్సు జరుగుతున్న స్థలానికి ప్రవేశ ద్వారం



సదస్సు వేదికపై అలంకరించిన నటరాజమూర్తి

కాంతిదేశాయ్‌వ వహారాన్ని కమిటీపరిశీలనకు పంపాలన్న ప్రతిపాదనకు లోక్ సభలో ఓటమి

న్యూఢిల్లీ ఆగస్టు 19 (పి.టి.ఐ)

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ తమకుమారుడు కాంతీలాల్ దేశాయ్‌కి వ్యాపార సంస్థలతో కల సంబంధాల విషయంలో పార్లమెంట్‌కు తప్పుడు సమాచారాన్ని అందజేశారని ఆరోపిస్తూ అందుకుగాను ఆయన ప్రవర్తనపట్ల అసమ్మతిని ప్రకటించడానికి ఉద్దేశించినతీర్మానాన్ని లోక్ సభ నేడు పెద్ద మెజారిటీతో త్రోసివేసినది.

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే ప్రతిపాదించిన ఆతీర్మానం శ్రీ మొరార్జీ ప్రవర్తన పట్ల నేరాన్ని ఈ వ్యవహారాన్ని పురస్కరించుకుని ఉపప్రధాని పదవికి రాజీనామా చేయవలసిందిగా శ్రీ మొరార్జీని కోరవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రవర్తనపట్ల కూడా అసమ్మతిని తెల్పదలచినది.

తీర్మానానికి అనుకూలంగా 57 వోట్లు రాగా, వ్యతిరేకంగా 194 వోట్లు వచ్చాయి. 26 గురు సభ్యులు తటస్థంగా ఉండిపోయారు.

ఇలా తటస్థంగా ఉండిపోయిన వారిలో ప్రతిపక్ష సభ్యులే కావడం ప్రతిపక్షాలలో అనైక్యతను సూచిస్తున్నది. అంతకుముందు జరిగిన చర్చలో కూడా ప్రతిపక్ష సభ్యులలో ఈ విషయంపై ఏకాభిప్రాయం లేదని వెల్లడైనది.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మినూమసాని ఈ తీర్మానంపై మీ పార్టీ సభ్యులు తటస్థంగా ఉండిపోరలచినట్లు ప్రకటించారు.

శ్రీ ఎఫ్. ఎం. నెనర్జీ (ఇండి) శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ (పి. ఎస్. పి) ఈ వ్యవహారాన్ని పార్లమెంటరీ కమిటీ ఒకదాని పరిశీలనకు పంపాలని సూచించారు. ఇదు నిమిత్తం 18 మంది సభ్యులతో ఒక కమిటీనిఏర్పాటుచేయాలని శ్రీ నెనర్జీ ఒక తీర్మానం కూడా ప్రవేశపెట్టారు. కాని తీర్మానాన్ని సభ నిరాకరించినది తీర్మానానికి అనుకూలంగా 57 వ్యతిరేకంగా 192వోట్లు వచ్చాయి. 22మంది తటస్థంగా ఉండిపోయారు.

శ్రీ ప్రచర్చ

శ్రీ మధులిమయే తీర్మానంపై చర్చ ప్రారంభంలో ప్రతిపక్షంగా ఉన్నప్పటికి తీర్మాత శ్రీ విస్తాయినందుకున్నది లిమాయె విమర్శలను ఖండిమా మొదలని సమర్థనూ మాటాడిన కాంగ్రెస్ సభ్యులు ఎస్. ఎస్. పి. సభ్యులలోను ఉభయ కమ్యూనిస్టు పార్టీల సభ్యులలోను ఘర్షణ నెలకొన్నది. ప్రతిపక్షాల వారు వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చర్చలో జోక్యం చేసుకుని మాట్లాడుతూ ఈ చర్చ అదాలో చిత్తమైనదని అన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఇది మరో ప్రయత్నమని ఆమె అన్నారు. ప్రతిపక్షాల వారికి ఈ విషయంలో కాంగ్రెసు సభ్యులు హెచ్చరికలో ఆమెఅన్నారు.

చర్చలో ఏ ఒక్క సభ్యుడు కూడా ఉపప్రధాని వ్యక్తిగత గుణగణాలను, నిజాయితీని శంకించ పోవడం గమనార్హమని శ్రీమతి గాంధి అన్నారు

తమ కుమారుని వ్యాపార సంబంధాల గురించి శ్రీ మొరార్జీ "బుద్ధిపూర్వకంగా కావాలని" పార్లమెంటును పెడతోవ పట్టించారన్న ఆరోపణను ఆమె ఖండించారు

శ్రీ మొరార్జీ రాజీనామాచేయాలని కోరకుండా తమ కార్యతమ విస్మరించారన్న ఆరోపణను ఆమె తిరస్కరించారు నమ్మకస్థుడైన ఒక సహచరుని తాము కోల్పోవడానికి ఆయన అంతటి అపరాధం చేసినట్టు ప్రతిపక్షాలు రుజువు పరచ

(మిగతా రెండవ పేజీలో)

ఆగమశిల్ప సదస్సుకు నేడే ప్రారంభోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 19 పిటిఐ

గవర్నర్ శ్రీ ధర్మాయి దేశాయి రేపు ఇక్కడ ఏడవ ఆగమశిల్పవ్యాప్త భారత సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతారు. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్యులవారు సదస్సును ఆశీర్వదిస్తారు. ఈ సదస్సుకు ప్రధాన సమావేశకర్తగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉంటున్నారు.

గతంలో వలెనే ఈసారికూడా ఈ సదస్సుకు హాజరయ్యేవారికి ఆగమ శిల్ప శాస్త్రజ్ఞులతో చర్చలు నిర్వహించగా మన ప్రాచీన కళలమయూనే అవశాలను లభించేటట్లు చర్యలు చేశారు.

శిల్ప ఆగమశాస్త్ర ప్రాతప్రతుల ప్రదర్శనం దేవాలయాల ప్రాచీన బొమ్మల ప్రదర్శనం కూడా ఈ సందర్భములో ఏర్పాటుచేసినున్నారు

కామకోటి పీఠాధిపతులు ప్రధాన శిష్యులైన స్వామి జయేంద్ర సరస్వతి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా సిద్ధాంతపరమైన ఒక వాక్యబృందం, వేదాలు మంత్ర ఉపన్యాసాలు, దాలు ప్రదర్శన వస్తువులు వచ్చినట్టు తెలిపారు.

ఈ సదస్సు సెప్టెంబర్ రెండవతేదీ వాడు ముగుస్తుంది ఆవాడు శంకరాచార్యులవారు సందేశమిస్తారు.

ఈ సదస్సు పద్మారావునగర్ లోని స్వరాజ్యపేస్ ఆవరణలో జరుగుతుంది

యోగ్యతా యోగ్యతల తారుమారు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు ఎన్.ఐ)

జనసంఘనాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి నేడు పొరపాటున మాటలు తిరగవేసి లోక్‌సభ సభ్యులను నవ్వించారు. శ్రీ మొరార్జీ దేశాయ్‌కి వ్యతిరేకంగా శ్రీ మధులిమాయే తెచ్చిన తీర్మానంపై ఆయన మాట్లాడుతుండగా ఈ సంఘటన జరిగినది.

"యోగ్యుడైన ఒక కుమారుడు అయోగ్యుడైన తన తండ్రిని పెడదారి పట్టిచడం ఇదే మొదటిసారి కాదు" అని శ్రీ వాజపేయి విమర్శిస్తూ శ్రీ వాజపేయి అన్నారు.

అవ్యాఖ్యలకు సభ్యులు పొలుసు నవ్వినప్పుడు తీర్మానకర్తని శ్రీ వాజపేయి తమ పొరపాటును గ్రహించలేదు ఆయనకూడా నవ్వుతూ తరువాత తమతప్పు సరిదిదుకున్నారు.

లఘు పరిశ్రమలకు రుణ సదుపాయానికై జాతీయ పెట్టుబడి సంస్థ

త్వరలో నిర్ణయం గైకొనసున్నట్టు రాజ్యసభలో ఫకరుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 19 యు ఎన్ ఐ

చిన్నతరహా పరిశ్రమలకు సహాయం చేయడానికి జాతీయ స్థాయిలో పెట్టుబడి సంస్థనొకటి త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు, యీ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ సంస్థ జాతీయ ఆదాయపు పన్ను శాఖ నిధులను సమకూరుస్తుంది

చిన్నతరహా పరిశ్రమలకు రుణాలు ఇవ్వడానికి అవసరమైన పరిస్థితులు ఏర్పడలేదని శ్రీ అహమ్మద్ అభిప్రాయపడ్డారు. వాణిజ్య బ్యాంకులు చిన్నతరహా పరిశ్రమలకు లోన్లు ఇవ్వడం లేదని ఆయన అన్నారు.

పెట్టుబడి సంస్థలు పెద్దపెద్ద వ్యాపారస్థులకే రుణాలు ఇస్తున్నాయని చిన్నతరహా పరిశ్రమలను అణచివేస్తున్నాయని శ్రీ చంద్రశేఖర్ ఆరోపించారు.

అందువల్ల నే జాతీయ స్థాయిలో పెట్టుబడి సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత సంస్థ పనితీరు కూడా ఉపయోగకరమైనదేనని శ్రీ అహమ్మద్ చెప్పారు

చిన్నతరహా పరిశ్రమలకు ఎంతగా సహాయం చేయడానికి పిలు కల్పించే విధంగా బ్యాంకులను జాతీయం చేయాలని శ్రీ భూపేష్ గుప్తా సూచించగా, పూర్తిగా వేరు ప్రశ్న అని శ్రీ అహమ్మద్ అన్నారు

కొత్తగా ఏర్పాటు చేయదలచిన యీ చిన్నతరహా పరిశ్రమల పెట్టుబడి సంస్థను డైరెక్టర్ల బోర్డు నిర్వహిస్తుందని చిన్నతరహా పరిశ్రమల ప్రతినిధులకు కూడా డైరెక్టర్ల బోర్డులో ప్రాతినిధ్యం ఉంటుందని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి సంస్థలు కూడా యీ సంస్థలో ప్రాతినిధ్యం కలిగి ఉంటాయని పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ భాను ప్రకాశ్ సింగ్ చెప్పారు.

కె.పి.లో రాష్ట్రపతి పాలన పొడిగింపునకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 19 యుఎన్ఐ

ఉత్తర ప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన సెప్టెంబర్ 26వ తేదీ నుంచి మరో ఆరు నెలలపాటు పొడిగించగోరుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాజ్యసభ నేడు ఆమోదించింది.

మేయర్ పదవి కాంగ్రెస్ అభ్యర్థిగా కుముద్ నాయక్

హైదరాబాద్, ఆగస్టు 19 (ఎన్ఎన్ఎస్)

మేయర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి కుముద్ నాయక్ పేరును కాంగ్రెస్ పార్టీ పక్షాన నగర కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సమావేశమై ఎన్నుకున్నది పార్టీ నాయకుడు శ్రీ లక్ష్మీనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

డిప్యూటీ మేయర్ పదవికి పార్టీ అభ్యర్థిగా శ్రీ కాశీరామ్ ఎన్నికైనారు.

శ్రీమతి కుముద్ నాయక్ పేరును పదవి పరిరక్షణ యత్నిస్తున్న మేయర్ శ్రీ కొండారెడ్డి ప్రతిపాదించగా శ్రీ ఎన్నికైనారు. మెడం రామచంద్రయ్య బలపరిచారు

కొత్త మేయర్ గా, డిప్యూటీ మేయర్ గా ఎన్నుకోవడానికి నగర కార్పొరేషన్ ఈ నెల 28వ తేదీనాడు సమావేశమవుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ ఆగస్టు 24

శ్రీమతి కుముద్ నాయక్ ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ గా ఉన్న డాక్టర్ బి.కె. నాయక్ భార్య. ఆమె సమీప బంధువులు గుల్బర్గా యోజనవల్ నుండి కార్పొరేషన్‌కు ఎన్నికైనారు.

పర్భనీలో కర్ఫ్యూ

పర్భనీ ఆగస్టు 19 యు ఎన్ ఐ

పర్భనీలో నేటి సాయంకాలం నుండి రేపు తెల్లవారే వరకు కర్ఫ్యూ విధించారు.

తిరిగి ఉత్తర్వులు జారీ అయ్యే వరకూ 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు కూడా అమలు జరుపుతారు.

పర్భనీలో విద్యార్థులు హింసాకాండకు దిగి, గృహదహనాలు, లూటీలకు తలపడడంతో నేడు పెక్కు దుకాణాలు దగ్ధమైనాయని ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి సమాచారం అందింది.

పోలీసులు లాఠీలు, కాల్పులాయువు ప్రయోగించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

అల్పసంఖ్యాక వర్గానికి చెందిన ఒక రిక్షావాడు ఒక కాలేజీ విద్యార్థిపై దౌర్జన్యంచేశాడని. దానితో విద్యార్థులు కొట్లాడుకుంటూ ఉరేగింపుజరిపి హింసాకాండ లూటీలు ప్రారంభించారని పోలీసులు చెబుతున్నారు.

పరిస్థితి ఇప్పుడు అదుపులోనే ఉన్నదని పోలీసులు చెబుతున్నారు.

కోటియా గ్రామాలపై మధ్యవర్తి నిర్ణయం

వివాద పరిష్కారానికి కేంద్రం సూచన

హైదరాబాద్ ఆగస్టు 19 యు.ఎన్ ఐ

ఆంధ్ర—ఒరిస్సా వివాదం ప్రాంతంలో నున్న కోటియా మొదలైన గ్రామాల భవితవ్య నిర్ణయిండం గురించి కేంద్ర ప్రభుత్వ మధ్యవర్తి పరిష్కారానికి అప్పగించవచ్చునని తెలుస్తున్నది. ఈ గ్రామాలు తమకే చెందాలని రెండు రాష్ట్రాలు వాదిస్తున్నాయి.

ఇది కేవలం 110 కిలో మీటర్ల ప్రాంతంలోని 19 గ్రామాలలో నివసిస్తున్న సుమారు 1600మంది గిరిజనులకు సంబంధించిన సమస్య మాత్రమే గనుక, దీనిపరిష్కారమార్గం కనిపెట్టడానికి ఈ నెలాఖరులో ఢిల్లీకి రావాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్ర హోంమంత్రి కోరారు.

1956లో అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని కొన్ని భాగాలను ఒరిస్సాకు బదిలీచేసినప్పుడు సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించారు. గనుక ఈ గ్రామాల భవితవ్యం గురించి చర్చలు జరపవలసిన అవసరం ఎంతమాత్రం లేదని ఆంధ్ర ప్రభుత్వం మొదటినుండి చెబుతున్నది.

రెండువత్సరాలక్రితం ఈ గ్రామాల ప్రజల పేర్లను ఒరిస్సా రాష్ట్రాధికారులు తమ వోటర్ల జాబితాలో చేర్చుకోవడంతో ఈ సమస్య పరాకాష్ఠగా తలెత్తింది గత జనరల్ ఎన్నికలలో ఈ గ్రామాల ప్రజలు ఇటు ఆంధ్ర విధానసభ, అటు ఒరిస్సా విధానసభ రెండింటి ఎన్నికలలోనూ వోటు చేశారు.

అప్పుడు ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్ర—ఒరిస్సా ప్రభుత్వాలకి నిరసన తెలియజేసింది దానిపలితంగా ప్రస్తుత స్థితి నెలకొనసాగేటట్టు చేయడానికి ఒరిస్సా ముఖ్యమంత్రి అంగీకరించినట్టు తెలిసింది. కాని రెండు నెలలు గడచిన తరువాత, ఒరిస్సా ప్రభుత్వం కోటియా గ్రామంలో "దొంగతనంగా" ఒక పోలీసు స్టేషన్ నిర్మించింది ఆంధ్ర ప్రభుత్వం కూడా ఒక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసింది.

ఈవిధంగా ఆ గ్రామంలో ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలు రెండూ ఏర్పాటుచేసిన పోలీసుస్టేషన్లు నడిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి వేరే ఎక్కడా లేదు.

ఇప్పటివరకు ఈ రెండు రాష్ట్రాల పోలీసు బలాలమధ్య ఘర్షణ ఎన్నడూ జరగలేదు. అయితే నిర్లక్ష్యంతో పెలగాలని తన పోలీసుబలాలను ఆంధ్రప్రభుత్వం ఆదేశించింది.

ఇటీవలే ఒరిస్సా పోలీసులు ఒక ఆంధ్ర రెవెన్యూఅధికారిని అరెస్టు చేశారు. ఆ తరువాత విడుదల కూడా చేశారు

ఈ గ్రామాలకి చుట్టూ పెద్దకొండలు ఉండడం వల్ల ఆంధ్రప్రాంతం నుండి అక్కడికి పోవడానికి వీలుగా లేదు ఒరిస్సాలోని కోరాపుట్ నుండి మాత్రమే వెళ్ళవచ్చు.

ఒరిస్సా అధికారులు ఈ గ్రామాల ప్రజలను లోబరచడానికి క్రిమి జిద్దాలు ప్రయత్నిస్తున్నట్టు ఆంధ్రప్రభుత్వానికి అందుతున్న సమాచారం తెలుపుతున్నది

ఈ గ్రామాల ప్రజలు కూడా గిరిజనులే వారు తమ స్వతంత్రపాలనే కోరుకుంటున్నారు, తెలుగు రెండూకూడా మాట్లాడుతారు.

కాశ్మీర్ అసెంబ్లీ ఉప ఎన్నికలు

కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెరి ఒక స్థానం లభ్యం

శ్రీనగర్ ఆగస్టు 19 పి.టి.ఐ

కాశ్మీర్ విధానసభకు నిన్న జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ చెరి ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి

బడ్గామ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అబ్దుల్ రహమాన్ రాథర్ నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థిపై ఎదురు వేల పై చిలుకు వోట్ల మెజారిటీతో విజయం సాధించారు

శ్రీ అబ్దుల్ రహమాన్ రాథర్: 7416 వోట్లు, నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి సయ్యద్ అలీ షా గిలానీ 5774 వోట్లు ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులకు 666–877 వోట్లు వచ్చాయి.

రాష్ట్రాలకు లక్షటన్నుల చక్కెర సరఫరా

న్యూఢిల్లీ, ఆగస్టు 19 పిటిఐ

చక్కెర ఫ్యాక్టరీలనుండి లెవీ రూపంలో ఒక లక్షటన్నుల చక్కెర రాష్ట్రప్రభుత్వాలకు సరఫరాచేయాలని కేంద్రప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది

ఈ ఉత్తర్వుకింద చక్కెర సరఫరా ఈ నెల 28వ తేదీనుండి ప్రారంభమవుతుంది.

ఈ తేదీనుండి 30 రోజులవరకు సామూలు మార్కెట్‌లో అమ్మే కోటాలో ఫ్యాక్టరీలు చక్కెర సరఫరా [illegible] హోల్‌సేల్ వ్యాపారులకు [illegible] అవుతుంది.

సంజాబ్ వ్యవహారంపై 24వ తేదీలోగా అధిష్ఠానవర్గ నిర్ణయం

రాష్ట్రనాయకులతో చర్చలుకొనసాగించనున్నట్టు నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యుఎన్ ఐ, పిటిఐ)

పంజాబ్ వ్యవహారాలపై కాంగ్రెస్ అధిష్ఠానవర్గ నిర్ణయం ఈ నెల 24వ తేదీలోగా వెలువడిపోతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

ఈ విషయంలో నిర్ణయం గైకొనే నిమిత్తం తాను రేపుగానీ ఎల్లుండిగానీ ప్రధానితో సంప్రదింపులు జరుపుతారని శ్రీ నిజలింగప్ప తెలియచేసారు.

పంజాబ్‌లో రాజకీయ పరిస్థితిని పూర్తిగా అవగాహన చేసుకోడానికి గాను రాష్ట్ర నాయకులతో చర్చలు కొనసాగిస్తున్నామని కూడా ఆయన చెప్పారు

రాష్ట్రనాయకులతో తమ చర్చలు ముగిసిన అనంతరం ప్రధానిని కలుసుకుంటామని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

పంజాబ్‌లో రాజకీయపరిస్థితికి స్పష్టమైన రూపు ఇంకా ఏర్పడలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు

పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టే మధ్యకాలం ఎన్నికలు జరపాలనే తొలివైఖరిలో మార్పువస్తే అవకాశం ఉన్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా తన అభిప్రాయం అప్పుడూ ఇప్పుడూ ఒకటేనని, అదే ఒక నిర్ణయం గైకొనే ముందు పరిస్థితినిపూర్తిగా అవగాహన చేసుకోవాలని కొరుకుతున్నానని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు గ్యానీజైల్ సింగ్ రేపు న్యూఢిల్లీ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జాయిల్ సింగ్ నేడు శ్రీ నిజలింగప్పతో పంజాబ్ పరిణామాలు జరిపారు. కాంగ్రెసు మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరణ చేయడానికి ఆ మంత్రివర్గాన్ని బలపరచడానికి 60మందికి పైగా శాసన సభ్యులు సిద్ధంగా ఉన్నారని వారిద్దరూ కాంగ్రెసు అధ్యక్షునితో చెప్పినట్టు తెలుస్తున్నది.

పంజాబ్‌లో ఇద్దరు మంత్రుల రాజీనామా

కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించుకున్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 పిటిఐ

పంజాబ్ రెవెన్యూమంత్రి శ్రీ ఫకీర్ చంద్ గుప్తా, వ్యవసాయమంత్రి శ్రీ జస్ దేవ్ సింగ్ మంత్రి పదవులకు రాజీనామా చేశారని ముఖ్యమంత్రి, గవర్నర్‌కు తెలిపారు.

ఈ రాజీనామాలను నేడు తెలిపి గ్రామంద్వారా పంపించారు.

తాము కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు శ్రీ ఫకీర్ చందర్ శ్రీ జస్ దేవ్ సింగ్ పి.టి.ఐ.కి చెప్పారు.

గురువారం 22వ తేదీ విడుదల

ఉదయం 11-30 గంటల ఆటతో ప్రారంభం

ఈ నెల తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:
10–30, 2–30, 6–00, 9–30

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
భలేదొంగ గొప్పోళ్లు
ఎన్టీ ఆర్ జగ్గయ్య కృష్ణకుమారి శోభనాచల సి.యస్.రావు

లక్ష్మీ థియేటర్
replicas

దీపక్ సికిందరాబాద్ | అంజలి సికిందరాబాద్ | రామా వరంగల్
శోక్ - నిజామాబాద్ | శ్రీనివాస్ - ఖమ్మంమెట్

అడ్వాన్స్ బుకింగ్ కలదు
దీపక్: ఉ: 11 గం. లకు మరి 1 గం. నాక హెచ్చు రిగతులకు మాత్రం
అంజలి: ఆటల సమయాలలో డిలక్స్ క్లాసుకు మాత్రం

ఆంధ్రభూమి

మంగళవారం, 20 ఆగస్టు 68

అభ్యుదయ నినాదాలు — అంతర్లీన ప్రేరణలు

సమాజంలోని అట్టడుగు బక్కవర్గాలపట్ల ఉన్నతస్థితిలో ఉన్న వారి ప్రవర్తన మార్పుచెందాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు హితవు చెప్పారు. విజయవాడలో జరిగిన హరిజన "క్రైస్తవ హరిజన" సమ్మేళనం అధ్యక్షోపన్యాసంలో ముఖ్యమంత్రి శ్లాఘనీయమైన యథార్థ లౌకికాశయంతో ప్రసంగించారు. కాని, కొన్ని నినాదాలను విన్పించడం తప్పని సరిగనుక వాటిని రంగరించారు. రాజకీయనాయకులు విధాయకంగా అనుసరించవలసిన ప్రతివిధానమది. ఐనా, తన మనోగత భావాలను నేర్పుగా వ్యక్తీకరించారు.

రాష్ట్రంలో యిటీవల కొన్ని అనాగరిక, కిరాతక సంఘటనలు జరిగాయి. తన్మాత్రపు మానవత్వం ఉన్న వారందరూ వాటిని ఏవగించుకున్నారు. ఐతే, ముఖ్యమంత్రి పలికిన హెచ్చరికవంటి హితోక్తిని శ్రద్ధగా ఆలోచించడం ప్రాజ్ఞుల విధి. పాశవిక ప్రవృత్తి సామూహికంగా ప్రకోపించినప్పుడు [ఎంత చిన్న జనసమూహమైనా సరే] ఒక అటవిక సంఘటన జరుగుతుంది. వెన్వెంటనే దానికి కులవిద్వేషాన్ని అంటగట్టి ప్రచారంచేయడం తగదు. అప్పుడు రెండు కులతత్వాలు ఢీకొన్నట్లవుతుంది. తత్ఫలితంగా మొత్తం సమాజం గాయపడి కుల దురహంకారులకి కొత్తజవం, జీవం,— వస్తాయి. దేనిని మూలవేళనుండి నిర్మూలించాలనుకుంటున్నామో, అది మరింత బలపడుతుంది.

అదొక విషమచక్రం. ఇరవై యొక్క సంవత్సరాల కృషి అనంతరం, కులతత్వం అనేది యీపణ్మాత్రం నిరసించకపోగా, దినదినాభివృద్ధిచెంది. ప్రజాజీవితంలోని అన్ని రంగాలనూ విష వాయువులతో నింపివేస్తున్నదంటే బాధ్యులెవరు?

సంఘంలోని బక్కవర్గాలపట్ల పై వర్గాలవారి వైఖరి మారాలి. ఐతే, దారితీసి. స్వకీయ ప్రవర్తనద్వారా సమాజాన్ని ఉత్తేజపరచవలసినవారెవరు?

పాలకవర్గమని ఢంకా బజాయించి సమాధానం చెప్పవలసి వస్తుంది. వాళ్లలో పరివర్తన వచ్చిందా? ప్రతి వాడుకుడూ, ప్రతి అధికారీ, తన మనస్సాక్షిని అడిగి, కనీసం తనకుతానైనా నా నిజం చెప్పుకోవచ్చును. అందుకే అందరూ మనస్సాక్షిని జోకొట్టి నిద్రపుచ్చారు. అందువల్లనే, స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పాటి ఉదారభావంసైతం నేడు సంఘంలో లుప్తమైంది. ప్రగాఢమైన పరిశోధన అక్కరలేదు. ఉద్యోగులను నియమించడంలో ప్రభుత్వం అనుసరించే పద్ధతిని గమనిస్తే చాలును. మాటలకూ చేతలకూ మధ్యనున్న అఖాతం ఎన్నింటినో రుజువు చేస్తుంది.

బక్కవర్గాలపట బలవత్తరనర్గాల పై ఖరి పరివర్తనచెందడం ఇప్పట్లో అసంభవం. బుద్ధుడి కాలంనుండి నేటివరకూ అలాంటి "ప్రమాదం" మనదేశంలో రాలేదు. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది?

కేంద్రమంత్రి శ్రీ జగజీవనరామ్ యీమధ్య మన రాష్ట్రంలో యథాశక్తి పరిధిగానే పర్యటించారు. కొలది సంవత్సరాలు మినహాయిస్తే 1948 నుండి నేటివరకూ విశ్రాంతంగా కేంద్రప్రభుత్వంలో అయన మంత్రిగా ఉన్నారు. రెండు దశాబ్దాల తర్వాతనైనా అయనకు సమ్యక్ దృష్టి అలవడిందో లేదో. అయన వివరిసినే సమంజసంగా ఉంటుంది. నేటికీ అగ్రవర్ణ హరిజన ప్రతినిధిగానే వ్యవహరిస్తారు. ఐతే అయననొక్కరినే విమర్శించడం తప్పవుతుంది. మాన్యులైన అమాత్యమణులందరూ ఎవరికులానికివారు ఛత్రాన్ని పిడుతున్నారు. సంపన్న కులాలవారే కులాభిమానంతో వ్యవహరిస్తున్నప్పుడు ఆర్థిక నీరసానికి పర్యాయపదమైన హరిజనుల దయనీయస్థితిని తుడిచివేయడంకోసం శ్రీ జగజీవన్ రామ్ ఎకశారమీటడంలో సంకుచిత్వమేమున్నది?

సాంఘిక న్యాయాన్ని పెద్దలందరూ విడనాడి, తమతమ కులాల స్వప్రయోజనాలను బాహాటంగా సంరక్షించుకుంటున్నప్పుడు, అన్నివిధాలా అణగద్రొక్కబడిన హరిజనులనుండి విశాల జాతీయభావాన్ని ఆశించడం అన్యాయం.

అసలులోపం మూల విధానాలలో ఉన్నది. "వెనుకబడిన తనం" అనేది పిలియనంతగా సంఘంగా వదిలించుకుని, ఆత్మగౌరవాన్ని పెంపొందించుకునే అవకాశాన్నివ్వకుండా పాలకవర్గం యిరవై సంవత్సరాలనుండి "వెనుకబడినతనానికి" ప్రత్యేకమైన హోదా కల్పించి, అన్ని రంగాలలోనూ ఆ వర్గాలకు నోరూరించే రక్షణలిచ్చింది. —"మీరు వెనుకబడినవాళ్లు అందువల్ల మిమ్మల్ని వేరుగా చూస్తున్నాము. మీరు క్రమపడి వెనుకబడిన తనాన్ని వదులుకోకండి. అలాచేసే మీ ప్రత్యేక సదుపాయాలను కోల్పోతారు"— అన్నట్లు హెచ్చరించింది.

అంతేగాని - "మనమందరమూ ఒకటే. దేశమే దైవం. నీయంగా వెనుకబడిఉంది. చారిత్రక కారణాలవల్ల మీరు బక్కవాళ్లందరిలోనూ మిరీ బక్కగా ఉన్నారు. మనకున్న అవకాశాలు ఇవి. మీరు ఎక్కువ సహాయాన్ని తీసుకుని, త్వరితంగా తక్కినవారితో సమానంగా ఉండడానికి గట్టి దీక్ష వహించండి. అందరమూకలిసి దేశ ప్రగతికి కృషి చేద్దాము"— అని ప్రబోధిస్తూ తదనుగుణమైన కార్యక్రమాన్ని అమలుపరచలేదు.

అప్పుడు సర్వత్రా ఆత్మగౌరవం ఆత్మవిశ్వాసం వికసించి కుల వైషమ్యాలు సమసిపోయేవి.

మన దేశ స్వాతంత్ర్యం విప్లవఫలితంగా రాలేదు. క్రమబద్ధమైన ప్రగతి వికాసంద్వారా రాలేదు. విచిత్ర పరిస్థితుల కలయికవల్ల సంభవించింది. తద్వారా ఎక్కడికక్కడ మెజారిటీకులాలకు ధనికస్థానాలు దక్కాయి. అనుకోకుండా కొత్తవరాలు లభించాయి. కులతత్వాన్ని నిర్మూలిస్తే హరిజనుల ప్రాబల్యానికి ముప్పు వస్తుంది. అందువల్ల కుల ప్రాబల్యాన్ని లోలోపల సంరక్షించుకుంటూ, అటడుగు కులాలలో కొందరికి తృణమో ఫణమో అధికారమిచ్చి వాళ్లను కూడదీసుకుంటూ ఇలాచేస్తే పరిపాలనాధికారం తమ చేతులలోనే ఎల్లప్పుడూ ఉంచుకోవచ్చని పెత్తందారులు సరిగా అంచనావేశారు. దేశసంగతి దేవుడెరుగు తమ ప్రాబల్యం సుస్థిరంగా ఉంటుందిగదా!

ఇటి పరిస్థితులలో సాంఘికవిప్లవం రాదు. రానేరదు. కుల సంకుచిత్వం భద్రంగాఉండి, పెత్తందారులకు తోడ్పడుతుంది. అట్టడుగు కులాల బక్కజీవులు తమ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉన్నారుగదా అని సంతృప్తి చెందుతారు.

మొత్తం దేశాన్ని బలంగా కదిలించగల మహావాయకుడు ఉదయించేవరకూ దేశస్థితి ఇలాగే ఇంటుంది. అంతవరకూ కుప్పనినాదాలు ఉపశమనం కలిస్తూంటాయి. కులస్వామ్యం, ధనిక స్వామ్యం, రాజ్యమేలుతుంది.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుదారుల సమస్యలు

నల్లగొండజిల్లా కోదాడు గ్రామంలో గత శనివారం జరిగిన "నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆయకట్టు రైతులు" మహాసభ సాధించిన ఫలితాలకు అంతగా ప్రాధాన్యం లేకపోయినా ఈ మండలంలో రైతాంగం ఎంతో కాలంగా కన్నకలలు ఫలించి, అనుభవంలోకి రాకున్న తరుణంలో తమ పెరుగుతున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకురావడంలో కృతకృత్యులు కాగలిగారన్నదే గమనార్హమైన విషయం.

ఆ ప్రాంతపు రైతాంగానికి ఈ మహాసభ చిరస్మరణీయమైన సంఘటనగాగల దనడం సందేహం.

కార్మికులు ప్రభుత్వోద్యోగులవంటి వర్గాలతో పోలిస్తే సమాజంలో రైతాంగానికి సంఘటిత శక్తి అస్సలు లేదు. సుముఖత చాలా తక్కువ. రైతాంగానికి సమస్యలు లేవా అంటే బహుళంగా ఉన్నాయనేది లోకవిదితం. అంతేకాక ఈ సమస్యలు శతాబ్దాలతరబడి పేరుకుపోయి చివరకు ఘనీభవించాయి. సంఘ స్థాపనద్వారా మాత్రమే వాటిని పరిష్కరించడం సాధ్యం.

ఈమధ్యగా పాపం ఇటీవలి కాలంలో పెంపొందుతూవచ్చింది. రైతుల సమస్యలు వాటిని చర్చించేందుకై ఏర్పాటయ్యే సమావేశాలలోకి అధికారవర్గంలో పైకి అసంతృప్తి పెరుగుతూవచ్చిందనే దానికి ఈమహాసభకు మొత్తం 8 మంది కేంద్ర రాష్ట్రమంత్రులు వచ్చారనేది ప్రబల నిదర్శనం.

అప్పుడప్పుడూ కిసాన్ సమ్మేళనాల పేరిట జరుగుతూవచ్చిన సభలలో, రైతుల సమస్యలకన్నా రాజకీయవాదులు తమ పలుకుబడి పెంచుకోవడానికి పడే తాపత్రయమే ప్రధానంగా కనిపిస్తుంది.

కోదాడు మహాసభ ప్రత్యేకత

కృష్ణా ఖమ్మం, నల్లగొండ జిల్లాలోని కొన్ని తాలూకాల వ్యవసాయదారులలో ఒకవర్గం వారు తమ సమస్యలను పరిపాలకులకు సమర్పించి నివేదించడానికి జరిపిన యత్నమే కోదాడు మహాసభ. కొత్తవారాలూ లేవు. ఎత్తుగడలూ, పాతకాలపు రీతులనే పట్టుకొని వేళ్లాడే వర్గంలో నూతన పంథా అంగీకారానికి ఈ సభ ఒక నిదర్శనమని ప్రాంతపు వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్ రామ్ పేర్కొనడం గమనార్హం.

మౌలికమైనమార్పుగా ఈ ప్రదేశాన్ని పరిశీలించినట్లయితే, గ్రామాలు, గ్రామీణుల ప్రాధాన్యాన్ని నగరవాసులు గ్రహించగలరని అయన అన్నారు.

మహాసభలో 600 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. తమను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పేర్కొంటూ, వాటి పరిష్కారానికి మహాసభ తీర్మానం రూపంలో సూచించింది.

ఎడమ కాలువ ఆయకట్టు ప్రాంతపు రైతులు అర్థికంగా చేతకాకపోవడమేగాక కూడా వెనుకబడి ఉన్నారు. గత పదవ పంచవర్షప్రణాళిక ఈ కొత్త తాలూకాలలో నీరు ప్రవహించడం ప్రారంభం కావడం వారిలో మాత్రమే నీళ్ళొస్తాయని ఆశాభావాలను కల్పించింది.

కాలువల ద్వారా లభ్యమౌతున్న నీటిని ఉపయోగించుకోవడమనేదే ప్రధాన సమస్య. నీటివనరుల ఉపయోగానికి తగినట్లు భూముల అభివృద్ధిని పరిశోధించడానికి తగిన సాధన సంపత్తి తక్కువగా ఉండడం, అసలే పెద్ద అవరోధం తీర్మానాలు వారి సమస్యలను వాటికి వారు సూచిస్తున్న పరిష్కారాలను తెలుపుతాయి.

భూమి తనఖా బ్యాంకులు రుణాలు మంజూరుచేసే విషయంలో అనుసరిస్తున్న పద్ధతులలో మార్పులు, ఆయకట్టుకిందగల ప్రభుత్వ భూములను భూపరపతి లేని పేదలకు పంపిణీ చేయడం, వ్యవసాయరంగంలో నిర్మించతలపెట్టిన చక్కెర ఫ్యాక్టరీకి స్థలం కేటాయింపు, ఆయకట్టు ప్రాంతంలోని గ్రామాలలోకి కాలువ నీరు విడుదల చేయడం, మొదలైనవి మహాసభ చర్చించిన సమస్యలలో ముఖ్యమైనవి.

ఆయకట్టు ప్రాంతంలో త్వరితగతిన వ్యవసాయోత్పత్తుల రవాణాకు రోడ్ల నిర్మాణం అవశ్యకతను కూడా మహాసభ చర్చించింది. ఎడమకాలువ 86వ మైలువద్ద ఉన్న పాలేరు ప్రాజెక్టును సాగర్నుంచి ప్రాజెక్టుకిందకే తీసుకురావాలని మహాసభలో సూచన వచ్చింది.

భూముల కొనుగోలువై నిషేధం

హుజూర్నగర్, మిర్యాలగూడా తాలూకాలలో ఈ కాలువ ఆయకట్టు భూములను ఏర్ఎకరాల కన్నా తక్కువగా భూమిగల రైతులనుండి కొనుగోలుపై నిషేధం విధించాలని ఇదివరకే జరిగే బదిలీలు చెల్లవని ప్రకటించాలని కోరుతూ మహాసభ తీర్మానించింది.

భూమి తనఖా బ్యాంకులు రుణాలను మంజూరుచేసే నిమిత్తం ఆయకట్టు భూములనువాని ప్రమాణపుమార్కెట్ విలువ ప్రాతిపదికన పెరిగిన నిర్ణయించాలని రైతుసంస్థలు పెరిగిన దృష్ట్యా పెచ్చుమీరుతున్న రుణ గ్రహీతల ఇబ్బందులను మహాసభ కోరుతున్నది. ప్రాజెక్టు ఆయకట్టు దారులకు ఎకరానికి 600 రూపాయలవంతున రుణం మంజూరుచేయాలని మహాసభ కోరుతున్నది.

అంతేకాక రుణాలకు దరఖాస్తులు పెట్టుకోవడానికి నిర్ణయించిన గడువు చాలా హెచ్చుగా ఉన్నందున దానిని తగ్గించాలని, అలాగే రుణాలను మంజూరులో ప్రస్తుత పూజాప్యాన్ని తొలగించాలని తీర్మానం పేర్కొంటున్నది.

ఆయకట్టు భూములు సమతలంగా లేనందున, దాని పేద్దయోగం కలుగుతుండడం లో అనవసరపు జాలాపరాణాన్ని నివారించే నిమిత్తం రైతులకు బుల్ డోజర్లు ట్రాక్టర్లవంటి యంత్రాలనుసరఫరా చేయాలని మహాసభ కోరుతున్నది.

పాలేరు ప్రాజెక్టు

పాలేరు ప్రాజెక్టు 46 సంవత్సరాల క్రిమే 22 గ్రామాలకు చెందిన 21 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు లభించనేదే విశ్వాసాన్ని జనాభావాలను కల్పించింది.

ఇప్పుడా ప్రాజెక్టువల్ల 17 వేల ఎకరాలభూమి మాత్రమే పారుతున్నది. వర్షాభావంవల్ల అదికూడా పాక్షికం కాదు. అందుచేత పాలేరు ప్రాజెక్టును సాగర్నుంచి ఎగువ కాలువనుండి నీరు పారే కాలువ తీవ్రవక్రతత్వరితగతిన పూర్తి చేయాలనీ ప్రాజెక్టు ప్రస్తుతపు ఆయకట్టుకుళాళ్ళ మైనదిగా నిర్ణయించాలని మహాసభ కోరుతున్నది.

కోదాడులో చక్కెర ఫ్యాక్టరీ

పరిసర భూములు తెరుకుపట్టుకు అన్నివిధాల తగినందున కోదాడులో చక్కెర ఫ్యాక్టరీ నిర్మించాలని మహాసభ విజ్ఞప్తి చేస్తున్నది. దీనికి ముందుగా తరకుపట్టించే పథకం లో ఆర్థికంగా రైతులస్థితి మెరుగు పడడమేకాక ఈ ప్రాంతంలో చక్కెర కొరత కూడా తొలగుతుంది.

ఆయకట్టు ప్రాంతంలోని తెరువుల లోకి ఎడమ కాలవ నీటిని విడుదల చేయాలి. జానివల్ల ప్రస్తుతం నీటి వనరులు అందుబాటులో లేని భూములకు సైతం ఆ సౌకర్యం సమకూరుతుంది.

పేదలకు భూముల పంపిణీ

భూమిలేని పేదల సాగుబడిలో ఉన్న భూములను వారికే మంజూరు చేయాలి. ఎంతోకాలంగావారు భూములను సాగుచేసుకో టువ్నా వారికిపట్టాలు మంజూరు చేయలేదు. అందుచేత వారికి పట్టాలు ఇవ్వడానికి సత్వర చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది.

లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో 50 వేల ఎకరాల భూమికి ఎడమకాలువనీరు లభ్యపరచేయడానికి ప్రభుత్వం లోగడ అంగీకరించింది. అయితే పంపుపెట్టుము రైతులే తమ ఖర్చులో అమర్చుకోవాలని ప్రభుత్వం పట్టుదలచూపింది. నల్లగొండ వెనుకబడిన ప్రాంతంగనుక ప్రభుత్వపు ఉత్తర్వునుంచి ఉపశమనం కలిగి లక్షకు పాలభూమికి ఈ పద్ధతిద్వారా నీటి సౌకర్యం కల్పించింది.

రోడ్ల అభివృద్ధి అవశ్యకత

ప్రస్తుతం ఉన్నరోడు సంబంధాలు రాష్ట్ర సంస్థలు నిర్మించినరోడ్లుగనుక కాలూ పోకలకు అనువుగా ఎప్పటికప్పుడు మరమ్మతులద్వారా సరిగాయిన స్థితిలో ఉంచాలని మహాసభ కోరినది.

వారసులకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని, ప్రాజెక్టు కింది గ్రామాలలో అమలుపరుచు నిర్మాణాలకోరుతూ మరో రెండు తీర్మానాలను ప్రభుత్వం ఆమోదించింది.

వెనుకబడిన నల్లగొండ ఖమ్మం జిల్లాలకు సాగార్జునసాగర్ ప్రాజెక్టు వరప్రసాదమే అయినా, భూములను అభివృద్ధి చేసుకోవడానికి రైతులకు ప్రభుత్వం తగినంతగా సహాయం చేయకపోతే అది నిరుపయోగకరమే కాగలదనిమహాసభ భావిస్తున్నది.

ఈ అంశాన్నిబట్టి దృష్ట్యా, రైతుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి ఆయకట్టు అభివృద్ధికి వారిని ప్రోత్సహించి సహాయం చేసే పథకాలో, వ్యక్తిగతంగా వారికి కాకపోయినా దేశం సంపద అభివృద్ధి నైతం దోహదం చేకూరగలదని మహాసభ అభిప్రాయపడుతున్నది.

కె. చెన్నారెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

పత్రికా సిబ్బందికి ముందుగా సమ్మెకు మార్క్సిస్టుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ)

పత్రికా సిబ్బందికి పద్దతుగా వీలైనంత త్వరలో ఒకరోజు లాంఛనంగా సమ్మె జరపాలని ఢిల్లీ కార్మికసంఘాలకు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఢిల్లీ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ప్రజలు ముఖ్యంగా శ్రామిక వర్గం సమాచారాన్ని గ్రహించేందుకు వీలుగా పత్రికల అమ్మకాలు పరిపాలనకు సంబంధించిన స్థితి ప్రభుత్వానికి, యాజమాన్యాన్ని పర్యవేక్షిస్తుందని ఆ కమిటీ తెలిపింది.

దేశ పురోభివృద్ధికి సమైక్యంగా కృషి

కర్నూలు కలెక్టర్ ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, ఆగస్టు 19

పోలీసుపరేడుమైదానములోజరిగిన గణతంత్రదినోత్సవాలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సందర్భములో ప్రసంగించిన, జిల్లా కలెక్టరు, శ్రీ టి. కె. రావు ప్రజలు సామరస్యతతో దేశ పురోభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

జిలా పరిషత్తు అధ్యక్షులు శ్రీయం. లక్ష్మీకాంతరెడ్డి కూడా ఈ సందర్భములో ప్రసంగించారు.

పట్టణములోని విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వాతంత్ర్యదినోత్సవాన్నికడు వేడుకగా జరుపుకున్నాయి.

పురపాలక సంఘ కార్యాలయములపై అధ్యక్షులు, శ్రీ. కె. వాసిరెడ్డి, సంఘాయతి సమితి కార్యాలయముపై, అధ్యక్షులు, శ్రీ. యస్. రమణారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో కాసాన సత్యులు శ్రీ కె. యి. మారన్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఈ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భముగా పట్టణ కాంగ్రెస్ సమితి ఆధ్వర్యాన పేదలకు ఒక స్థానిక కళాకారుని సమ్మేళనంచే కార్యక్రమము ప్రకారము, సంగీతధ్వనులు, శ్రీ పాలాది రామయ్య మాతన సమర్పించారు. సమాన ప్రముఖులు గట్టేశ్వర, పి. వి. సత్యనారాయణ, సమాన్యారు.

అషా పథాని, శ్రీ పల్లాగురుల వేంకటరామశర్మ రచించిన పద్యరత్నాలను శ్రీ కె. మల్లికార్జునయ్యశర్మ పఠించారు.

శ్రీ కె. యి. మారన్న నటశేఖరుని కార్యదీక్ష కళాకారులకు ప్రశంసిస్తూ ముచ్చటించారు.

శ్రీ ఉప్పెల్లి గిటయ్య వందన సమర్పణ చేశారు.

కుటుంబ నియంత్రణ వ్యతిరేక, అనుకూల వర్గాలమధ్య ఘర్షణ

లండన్, ఆగస్టు 19 (ఎ పి)

కుటుంబ నియంత్రణపై పోప్ పాల్ వ్యతిరేకతకు అనుకూలురైన వర్గం, ప్రతికూలురైన వర్గం మధ్య వెస్ట్ మిడ్లాండ్ కౌంటీలో నిన్న ఘర్షణ జరిగినది.

ఆదివారం ప్రార్థనలు ముగించుకొని చర్చినుండి జనం వెళ్లడానికి వస్తుండగా వారికి ఒక ప్రదర్శన ఎదురైనది.

ఇక్కడికి సమీపంలోనిఒక చర్చిమతాధికారిని పుట్టు జనియంత్రణ సమస్యపై పన్నెండ్ రోజులక్రిందట పురస్కరించుకుని ఈ ప్రదర్శన జరిగింది. పోప్ పాల్ ఆదేశానికి వ్యతిరేకంగా జరిగిన ఈ ప్రదర్శనను చూసి కొందరు వ్యక్తులు కొందరు మరొక వర్గంగాకేరి కొట్లాటకు తలపడ్డారు.

చెరుకుకు హెచ్చుధర నిర్ణయించాలని విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

1968-69 సంవత్సరానికి టన్నుకు 110 రూపాయలుగా నిర్ణయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతులు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్‌కు నిన్న ఇక్కడ నుండి మెమొరాండం సమర్పించారు.

చక్కెరఫ్యాక్టరీ, పరిశ్రమ పూర్తి కంట్రోలును తిరిగి ప్రవేశపెట్టాలని కూడా ఆ మెమొరాండంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

వాగారుసహకార అయకట్టు ప్రాంతంలో మెరక పొలాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికి వాగారుసహకార అయకట్టు నిర్మాణాన్ని సత్వరంగా పూర్తిచేయడానికి కేంద్ర ఆర్థికశాఖ ఆర్థిక సహాయం అందచేయాలనీ విజ్ఞప్తిలలో మెట్ట ప్రాంతాలను తరువు ప్రాంతాలుగా ప్రకటించి సహాయం అందించాలని, కొండవీటి ఎత్తిపోతల అధ్యయనం శ్రీ విన్నమనేని కోటేశ్వరరావు కేంద్ర మంత్రి మెమొరాండం సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ పశుపోషకుల సంఘం కేంద్రమంత్రికి సమర్పించిన మెమొరాండంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఇతర రాష్ట్రాలకు తరలించే పశువులు నిషేధించాలని విజ్ఞప్తి చేసారు.

జనవాక్యం

నందిగామ తాలూకాలో దుర్భిక్ష పరిస్థితి

ఆర్యా,

నందిగామ తాలూకాలో వర్షాలు లేకపోవడంవల్ల పశువులు పైరు దెబ్బతిన్నాయి. పెసర పండుతుందనే ఆశ బాగాటికిసన్నగిలుతున్నది. చెరువులలోనికి వచ్చిన కాస్త నీరు ఎండిపోతున్నది. "ముసేరు"లో నీరే కనపడటం లేదు. బావులమట్ల ఎండిపోతున్నాయి. పాట్లు అలకు పడవేసినట్లే లేదు. ముసేరులో నీరు లేకపోవడంవల్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు కూడా సరిగా పని చేయుట లేదు. నేటి వరకు చాలా గ్రామాలలో బావులలోనికి నీరు లాకపోవటం వల్ల ప్రజలు నీళ్లు చాలా యిక్కట్లు పడుతున్నారు. పరిస్థితి బాగాటికి తీవ్ర రూపం దాలుస్తున్నది. ఒక వేళ వర్షం పడనప్పటికి, రైతులు పెట్టుబడిపెట్టిన ధనం తిరిగివచ్చే సమందేహం ఉన్నదనే నమ్మకం ఆశ. బాగాటికి అడుగంటి పోతున్నది. పిల్లలు పాలకు గాలి స్థాయినందుకుంటున్నాయి. సామాన్య మధ్య తరగతి ప్రజానీకం పరిస్థితి అర్థాన్నగా ఉన్నది.

"ఆడగడచే అమ్మయిబాబు అన్నం పెట్టడు" అనే లోకోక్తి విన్పించరాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదేశంలోని 97 తాలూకాలలో దుర్భిక్షపరిస్థితి నెలకొన్నదని ప్రకటించింది. అందులో కృష్ణాజిల్లాలో మూడు తాలూకాలున్నాయట అందులో జామదేవరపిలియతాడవానికిగురికాలేకున్న మెట్ట ప్రాంతమైన నందిగామ తాలూకా లేకపోవటం శోచనీయం. దీనికి కారణ మేమిటి? దుర్భిక్ష ప్రాంతాలను ప్రకటించడానికి వెనుకపడ్డవారు రాజకీయ కారణాలు ఉన్నవే మోమని భావించవలసి వస్తున్నది.

పరిస్థితిమెనప్పటికి తాలూకాలోని రాజకీయవాదులు ప్రజానీకం, రాజకీయ విశేషాలను విస్మరించి సమైక్యంగా ప్రభుత్వానికి మనగోడును తెలియచేయకోవాలి నందిగామ తాలూకాను "దుర్భిక్ష ప్రాంతంగా" ప్రకటించమని ప్రభుత్వాన్ని కోరాలి. అవసరమైన సహాయ కార్యక్రమాలను సత్వరమే చేయాలని కోరాలి. ప్రతిగ్రామమునుంచి సంఘటన పరిస్థితిని వివరిస్తూ సత్వర సహాయాన్ని అందజేయమని కృష్ణాజిలాకు కలెక్టరుగారికి ముఖ్యమంత్రి రెవెన్యూ మంత్రిగారికి వ్రాయాలి.

కొమరగిరి కృష్ణమోహనరావు

నందిగామ

* * *

వైద్య సంఘాలు- వైద్యులు

ఆర్యా,

ఆలోపతి వైద్య విధానములో అనుభవ వైద్యులకి శిక్షణ యివ్వడం, రోగి స్వేచ్ఛనుమీద వివిధములు వారివారి తీరు దక్షణ కల్పి తమనుగా యావత్భారత స్థాయిలో వైద్య శాస్త్ర జిల్లాల స్థాయిలో మూడు కొన్ని వైద్య సంఘాలు స్థాపించి ప్రవేశ పరీక్షలు నిర్వహించి రెజిస్టరు కోర్సు సర్టిఫికేట్ మొదలగు పేజీల క్రింద మొత్తం మూడు మార్గాలుగా నిర్ణయించి విధిగా ప్రచారములు చేస్తున్నవి.

ఇట్టి ప్రకటనలు చదివిన వైద్యులకు కోటిరూపాయల సమాజము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎలోపతి వైద్య విధానంలో అనుభవ వైద్యులకు శిక్షణ యివ్వడానికి ప్రతుత్సాహము ప్రకటించ లేదు. అలాంటప్పుడు ఎందరు వైద్యులకు గురి చి విధాలు పొందవలసిన అవసరము లేదని వైద్య బోధనలు గమనించవలెనని కోరుచున్నాను.

ఈ సంస్థలు ఆలోపతి వైద్య విధానములో అనుభవ వైద్యులకు శిక్షణ పథకములు తయారు చేసుకొని వైద్యులకు అందజేయడానికి పదివ్రాడ్డ దూరపాయలు ఖర్చు దొరుకుచున్నారు. అందుకనుగుణ ఆలోచనలు నిన్న జిల్లా కలెక్టరు మున్సిపల్ కమిషనరు మొదలగు వారు ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాలని కూడా ఆ మెమొరాండంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

వాగారుసహకార అయకట్టు ప్రాంతంలో మెరక పొలాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికి వాగారుసహకార అయకట్టు నిర్మాణాన్ని సత్వరంగా పూర్తిచేయడానికి కేంద్ర ఆర్థికశాఖ ఆర్థిక సహాయం అందచేయాలనీ విజ్ఞప్తిలలో మెట్ట ప్రాంతాలను తరువు ప్రాంతాలుగా ప్రకటించి సహాయం అందించాలని, కొండవీటి ఎత్తిపోతల అధ్యయనం శ్రీ విన్నమనేని కోటేశ్వరరావు కేంద్ర మంత్రి మెమొరాండం సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ పశుపోషకుల సంఘం కేంద్రమంత్రికి సమర్పించిన మెమొరాండంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఇతర రాష్ట్రాలకు తరలించే పశువులు నిషేధించాలని విజ్ఞప్తి చేసారు.

పోస్టుకార్డులు వ్రాసి ఈదిగువ చిరునామా నుండి పొందవచ్చును.

డాక్టర్ వై. వి. రెడ్డి
ఎమ్.ఆర్.సి.పి.ఎస్.
డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద హోమియో వైద్య మండలి
15-7-160/1
తేరేబజార్
హైదరాబాద్ -12

* * *

"నేటిసమాజంలో రుగ్మతలు"

ఆర్యా,

మంగళవారం (6-8-68) పత్రికలో "నేటి సమాజంలోని రుగ్మతలు" (శ్రీ ఎస్. ఎస్. రావు) వ్యాసంలో దినదినం దిగజారిపోతున్న మన మానవత్వపు విలువల యెడల రచయిత తన హృదయంలో రగిలే క్షోభాన్ని అభివ్యక్తత పరచారు. స్వాతంత్ర్యం అభించిన కొద్ది రోజులలోనే మనలో ఎన్నో మార్పులు వచ్చాయి. ముఖ్యంగా నేటి మనిషి తనను తాను నమ్మలేకుండా తీసివేస్తున్నాడు. స్వార్థత్యాగం నరనరాన రక్తానికి బదులు ప్రవహిస్తోంది. ఒకోసారి యీ దేశస్వార్థం 'దేశసేవ' యెడల వుండే దేశం ఎంత బాగుపడియుండేదో కదా అన్పిస్తుంటుంది. స్వార్థం బలిసిన మనిషి పోమరి అయి పనిచేయడానికి చేతగాక అధికారం చేలాయించడానికి ప్రయత్నిస్తున్నాడు. వ్యాసాంతంలో వాక్యాలు మరపురానివి వచ్చుతునకలు. "మానవత్వం సామాజిక పాంథికంగాను, నైతికంగాను పరిణతి చెందిన పరిపూర్ణ మానవుని రూపొందించే విధానాన్ని అవలంభించాలి. కావల్సింది నిజమైన ప్రేమ నిష్కపటమైన సేవ. ప్రజాస్వామ్యమనగా అర్థధనహితమైన అభ్యాలలమాత్రం కాదు. వ్యక్తిత్వము స్వతంత్ర ఆలోచనల వ్యక్తుల సహకార కూటము" రచయితకు ధన్యవాదములు.

"శ్రీ"

ఆదిలాబాద్ జిల్లా

* * *

కోస్గి వీధులలో విద్యుద్దీపములు

ఆర్యా!

మహబూబ్ నగర్ జిల్లాలోని కోస్గి గ్రామములో వీధిలోని విద్యుద్దీపములు సరిగా వెలుగుటలేదు. రాత్రివేళ వీధులలో నడచుట కష్టముగా మన్నది. చిన్న చిన్న తగదాలు దొంగతనములు కూడా జరుగుతున్నవి. గ్రామ పంచాయతి వారు గాని, ఎలక్ట్రిసిటీ బోర్డు వారు గాని ఈ విషయంలో ఎట్టి చర్యలు తీసుకోవటం లేదు. 9 వేల జనాభా కలిగిన మా గ్రామములో సరిగా ఇక్కట్లను తొలగించే విషయంలో గ్రామ పంచాయతి ఏ మాత్రము శ్రద్ధ తీసుకోవడము లేదు.

గ్రామప్రజలు

కోస్గి

* * *

ఆర్మూరు పాఠశాల భవన నిర్మాణం

ఆ

వివిధ పాఠశాలలలో విద్యార్థి సంఘాలు

హైదరాబాద్, ఆగస్టు 19

సుల్తాన్‌బజార్ ఉన్నత పాఠశాల ఎన్నికలు గత బుధవారం నాడు పాఠశాల ఆవరణలో జరిగినవి. దిగువ పేర్కొన్న విద్యార్థులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

ఎ. అరుణాచలం అధ్యక్షులు, ఆర్. పూర్ణచంద్రరావు ప్రధాన కార్యదర్శి, టి. కనక సుందరశర్మ సహాయ కార్యదర్శి [ఇంగ్లీషు] టి. కేశవశాస్త్రి, సహాయ కార్యదర్శి (తెలుగు), యస్. ఈశ్వరయ్య సహాయ కార్యదర్శి హిందీ, షేక్ అబుల్ రజాక్ సహాయ కార్యదర్శి (ఆటలు). కె. రవీంద్రనాథ్ సహాయ కార్యదర్శి (లేబిషనులు) వెంకటాచారి సహాయ కార్యదర్శి (కన్నడ).

నల్లగుట్ట

నికింద్రాబాద్‌లోని నల్లగుట్ట ఉన్నత పాఠశాలలో 16వ తేదీన జరిగిన ఎన్నికలలో దిగువ పేర్కొన్న విద్యార్థులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

పి. శంకర్ అధ్యక్షులు, యం. మహేశ్ బాబు ఉపాధ్యక్షుడు, సయ్యద్ సిరోక్ కార్యదర్శి టి. ప్రభాకరరావు సాహిత్య విభాగం కార్యదర్శి యస్. వీరప్రకాశ్ క్రీడావిభాగం కార్యదర్శి.

నవాబుపేట

విశాఖపట్నం తాలూకా నవాబుపేట గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యులుగా దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు

కె. నర్సింహులు అధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు జి. గోపాలరెడ్డి ప్రధాన కార్యదర్శి యం. అనంతరెడ్డి క్రీడా విభాగం, కార్యదర్శి. వి. అంజయ్య సాంస్కృతిక విభాగం కార్యదర్శి. వై. బుచ్చప్ప విహార యాత్రల విభాగం కార్యదర్శి.

కొడవళ్ళ

వరంగల్ జిలాకొడవళ్ళగ్రామంలోని ఉన్నత పాఠశాలవిద్యార్థిసంఘం కార్యవర్గ సభ్యులు.

వి. నాగేశ్వరరావు అధ్యక్షుడు. యం. నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి కె. చెన్నప్పరెడ్డి, కె. రామిరెడ్డి, ఎ. సోమయ్య. టి. వెంకటేశం కార్యవర్గ సభ్యులు.

చీర్ల వంచ

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా చీర్ల వంచ గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు శ్రీ గోవర్ధన్ ఆధ్వర్యాన ఇటీవల జరిగినవి, దిగువ పేర్కొన్న విద్యార్థులు ఎన్నికైనారు.

వి. పరమయ్య అధ్యక్షుడు యన్-రావురెడ్డి ప్రధాన కార్యదర్శి వి. కాలయ్య సహాయ కార్యదర్శి వి. భూమారెడ్డి క్రీడావిభాగం కార్యదర్శి యన్. రామచంద్రం సాంస్కృతిక విభాగం కార్యదర్శి.

మాధారం

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా మాధారం గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ కార్యవర్గ సభ్యులు దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు.

పి. ప్రభాకర్ అధ్యక్షుడు. సయ్యద్ కుర్షీద్ ఉపాధ్యక్షుడు, మహమ్మద్ పల్లీర్ అలి ప్రధాన కార్యదర్శి యస్. తిరుపతయ్య క్రీడావిభాగం కార్యదర్శి హెచ్. భూపాలరెడ్డి సాహిత్య విభాగం కార్యదర్శి.

తూపురాన్

మెదక్ జిల్లా తూపురాన్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ప్రారంభోత్సవం ఈనెల 12వ తేదీన జరిగినవి. శ్రీ దిగ్గయ్య అధ్యక్షుడుగా శ్రీ యల్. రాములు కార్యదర్శిగా ఎన్నికైనారు. గ్రామపంచాయతీ శ్రీ సత్యనారాయణగౌడ్ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేసారు.

వర్ని

వర్ని గ్రామంలోని గ్రామోదయ ఉన్నతపాఠశాల విద్యార్థిసంఘం ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు శ్రీ రెడ్డి లత్తని నరసారెడ్డి ఆధ్వర్యమున ఇటీవల జరిగినవి, దిగువ పేర్కొన్న విద్యార్థులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

టి. బుజ్జిబాబు అధ్యక్షుడు సాహిత్య విభాగం కార్యదర్శి పి. సత్యనారాయణ క్రీడావిభాగం కార్యదర్శి యల్. రంగయ్య. శ్రీయుతులు బి. ప్రభాకరరావు కె. జలంధ్రరావు బి. వెంకటేశ్వరు ఎ. వెంకటరత్నం. యం. అప్పారావు తరగతుల ప్రతినిధులు.

హరిజనులకు సలహా

విజయవాడ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

హిందువులలో అగ్రకులాల వారికి హరిజనులు మాటకుమాట సమాధానం చెప్పాలని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న ఇక్కడ హరిజనులకు పిలుపునిచ్చారు.

అగ్రకులాల వారెవరైనా వాళ్ళు అపవిత్రం చేసారంటు మిన్నల్లిరూపు సే, వాటిని హరిజనులకు అందు బాటులో లేకుండా చేసి మీరేమాటని అపవిత్రం చేసారని ఎదురు సమాధానంచెప్పండి.

అగ్రకులాలవారు హరిజనుల అంటవద్దంటే, మీరేమన్నాల్ని అటు కోకండిలని హరిజనులు ఎదురుసమాధానం చెప్పాలి.

జపాన్‌లో రెండు బస్సులు నదిలో పడగా 100 మంది దుర్మరణం

టోక్యో, ఆగస్టు 19 (రాయిటర్)

జపాన్ మధ్య భాగంలో నున్న హిదానది తీరానికి విలాసయాత్రకు వెళ్ళిన రెండు బస్సులు నదిలో పడిపోయిన ఫలితంగా స్త్రీలు, పురుషులు, బాలబాలికలు సుమారు 100 మంది మరణించినట్టు తెలుస్తున్నది.

నదిలో ఈరి ఒక డ్రైవర్ తోపాటు ముగ్గురు మాత్రమే తీరం చేరుకోగలిగినట్టు పోలీసులు చెప్పారు.

నిన్న మధ్యాహ్నం వరకు పోలీసులు 19 మృతదేహాలను వెలికి తీశారు,

విశాఖజిల్లా గ్రామం అగ్ని ప్రమాదంలో బాలిక మృతి

వృద్ధురాలికి గాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 19

విశాఖపట్టణ జిల్లా పటాపోస్టు గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో పడేళ్ళ బాలిక మరణించినది.

6 సంవత్సరాల వృద్ధురాలికి శ్వాస బాలిపోయినదని అధికార సమాచారం అందినది. 150 గుడిసెలు దగ్ధమైనాయి. రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టమైనది.

విజయవాడ క్రియాకల్ప ఫార్మసీ వార్షికోత్సవం

విజయవాడ, ఆగస్టు 19

క్రియాకల్ప ఫార్మసీ వార్షికోత్సవ సభ గత గురువారం జరుపబడింది సభకు డాక్టర్ కె. నియస్ అధ్యక్షత వహించారు. డాక్టర్ పిల్లాఅప్పలనర్సయ్య పాత్రుడు సభను ప్రారంభించారు.

కవి రాజమోహన్ గ్రామ వైద్యులు వివరించారు క్రియాకల్ప ధూరము వటి ఆయుర్వేద ఔషధాలు వాడుక చేయుచున్నారని, తమ అనుభవములు వివరముగా చెప్పి. స్వామిభక్తులు వెల్లడించారు.

డాక్టర్ అవనిగడ్డ వాగభూషణం డాక్టర్ శిరిపురపు వేణు మాధవరావు వెట సుబ్రహ్మణ్యశాస్త్రి, దాసోజు వెంకట రామానుజాచారి, కవిరాజ దొడా అప్పారావు, శంకర మంచి లక్ష్మీ నారాయణ, డాక్టర్ సామల రమేష్ బాబు కూడా ప్రసంగించారు.

శ్రీ ఎ. గోవిందరాజులు వందన సమర్పణతో సభ ముగిసింది.

కొత్తనల్లకుంటలో మాతా మందిరానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 19

కొత్తనల్లకుంటలో మాతా మందిరానికి శ్రీ యస్. యాదగిరి ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. ఆ ఉత్సవ సభకు శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఎస్. అనంతరామిరెడ్డి, పి. బాలరాం, యం. నరసింహ ఉపన్యసించారు. శ్రీ పి. గంటయ్య వందన సమర్పణ చేసారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి

ప్రజల ఆసక్తి కల్పించాలని నాయకులకు డైరెక్టర్ ఆబిద్ హుసేన్ సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, ఆగస్టు 19

ఈ నెల 10వ తేదీన ఇక్కడ మహబూబ్‌నగర్ జిల్లా పరిశ్రమల మహాసభకు పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ ఆబిద్ హుసేన్ ప్రారంభోత్సవం చేసారు.

శ్రీ ఆబిద్ హుసేన్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, మహబూబ్‌నగర్ జిల్లాలో అడవులు విస్తృతంగా కలవని, ప్రకృతి సంపదకు లోటు లేదని, పట్టు వేతకు ప్రసిద్ధమైన కేంద్రం వారాయణపేట ఇదే జిల్లాలో ఉన్నదని అయినప్పటికి, ఈ జిల్లాలో పరిశ్రమలు పెద్దగా లేవని అన్నారు.

పెట్టుబడిపెట్టి కొత్త పరిశ్రమలు ప్రారంభించ దలచిన వారు. తమ పథకాలవిషయ ప్రభుత్వానికి తెలియజేసే ప్రభుత్వం సహాయం చేస్తుందనీ, అయితే ఇటువంటి కొరవ ఉన్నవారు. కరవైనారని. అయన అన్నారు.

నలభాలు ఇవ్వడానికి ఆర్థిక సహాయం అందివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది అయితే ఈ సహాయం ఎవరికి ఇవ్వాలిః అని అయన ప్రశ్నించారు.

ఈ రంగంలో కృషి చేయవలసినవారు ఎవరైనా ఉంటేవారు ప్రజానాయకులు కార్యకర్తలు, కొత్త పరిశ్రమలను గురించి ఆలోచించి ఈ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువచ్చే ఉత్సాహాన్ని చొరవను ప్రజలలో కల్పించాలి. ఇది జరిగినపుడే ఈ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తుంది ప్రభుత్వం ఇచ్చేసహాయాన్ని పూర్తిగా వినియోగించుకొన వలెనని అయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

జిలా కలెక్టర్ శ్రీ వి. కె. ధార్ అతిథులు ముందు సభికులకు స్వాగతమిస్తూ ఈ జిల్లాలో అపారమైన ప్రకృతి సంపదకలదని. ఈజిలాలోగల గనిద్వారా చేత పరిశ్రమకు పట్టుకొమ్మఅని, వారాయణ పేటలో ఉన్నవి చేసేపట్టు వస్త్రాలు వాణ్యమైనవనీ జిలాలో ఇతోధికంగా పరిశ్రమల నెలకొల్పడానికి గల అవకాశాలను పరిశీలించడానికై ఈ సహాయ సభను ఏర్పాటు చేసామని చెప్పారు.

సభకు అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి ప్రసంగిస్తూ కేవల ధనం మాత్రమే కూర్చుకొని ఏదో ఒక పరిశ్రమను ప్రారంభించడం వల్ల సాధించగలిగేదేమీ లేదనీ ఈ పరిశ్రమలను చిత్తశుద్ధితో నిజాయితీతో నిర్వహించాలనీ, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగ పరచడానికై కాదు మాత్రపు సహకార సంఘాలు పరిశ్రమలు పుట్టగొడుగులవలె తలెత్తుతున్నాయనీ, నిన్నటి విధించి వసూలు చేసిన ప్రజల కష్టార్జితాన్ని విదేశాలకుండి దేహీలు ఆడిగి తెచ్చుకున్న రుణాల ధనాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేయరాదు అని అన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రెడ్డి ప్రసంగిస్తూ పరిశ్రమల విషయంలో ఆసక్తి చూపుతున్న ప్రజలుగల గ్రామాలలో పరిశ్రమలు ప్రారంభించడానికి తన సహాయ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

స్టేట్ బ్యాంక్ అధికారులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

మహారాణా ప్రతాప్ యువజన సంఘం ఎన్నికలు

హైదరాబాద్ ఆగస్టు 19

రామ్‌కోటి మహాకాళిమందిరం శ్రీ మహారాణాప్రతాప్ యువజన సంఘం ఎన్నికలు దేవాలయకమిటీ అధ్యక్షులు శ్రీ ఎం. దశరథ్ అధ్యక్షతన ఇటీవల జరిగాయి.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. వెంకటేశ్వరరావు అధ్యక్షులుగాను శ్రీ పి. చెన్నయ్య ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె.ఎస్. నిత్యానందరావు ప్రధానకార్యదర్శిగాను. ఎస్. సాంబయ్య-సహాయ కార్యదర్శి. శ్రీ ఎం. యాదగిరిగౌడ్ కోశాధికారి, శ్రీ ఎం. రాములు అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కె.సి. శ్రీనివాసరావు క్రీడావ్యవహారాల కార్యదర్శి. ఎస్. యాదయ్య లైబ్రరీ కార్యదర్శి ఎ. బాబురావు ఆడిటర్‌గా ఎన్నికైనారు

సభకు దిగువ కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు.

హుస్నాబాద్ సమితి ప్రాంతంలో తీవ్ర అనావృష్టి పరిస్థితి

తక్షణమే సహాయక చర్యలు గైకొనాలని ముకుందారెడ్డి విజ్ఞప్తి

హుస్నాబాద్ ఆగస్టు 19

కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పంచాయతిసమితి ప్రాంతంలో వర్షాలు లేక పైరులు ఎండిపోయి దుర్భరమైన పరిస్థితి నెలకొన్నదని, అఖరుకు మంచినీటికి కూడా కొరతఏర్పడినదనీశాలట్టి పరిస్థితి రేపు రాబోయే పోకముందే సహాయక చర్యలు గైకొని ప్రజలకు తోడ్పడాలనీ సభ్యులకు నివేదిస్తూ సమితి అధ్యక్షుడు శ్రీ వి. ముకుందారెడ్డి ఒక ప్రకటన జారీ చేసారు!

16వేల ఎకరాల భూమిని సాగుచేయడానికి ఉపయోగిస్తే మామూలుగా600అలా ధారాలన్ని వర్షాలు లేకపట్టిపోయాయి 15 వేలకు ఎకరాలకుపరిపడేవారుపోగా కేవలం 8100 ఎకరాలలో మాత్రమే పాట్లుపడ్డాయి. మామూలుగా 19 వేల ఎకరాల భూమి సాగుపుతుంది. పాట్లు పడిన పొలంలోకూడా పైరు ఎండిపోతున్నది కరీంనగర్ ఆయకట్టులోని 6వేల ఎకరాల భూమిలోనూ 1800 ఎకరాలలో మాత్రమేపాట్లు పడ్డాయి, తీరా అదికూడా ఇప్పుడుఎండిపోతున్నది. వరి పైరుపంగతి అలాఉంచితే కనీస కూరగాయలు కూడా పండించుకోలేక పోతున్నారు. ఆఖరుకు మంచినీటి బావులు కూడా పట్టిపోతున్నాయని శ్రీ ముకుందారెడ్డి ఆందోళన ప్రకటించారు

బావులలోకు తవ్వి కనీసం ఇప్పుడున్న పైరునన్నా కాపాడుకోవాలంటే అడున్నర రూపాయలు అవసరమవుతాయని అయన చెప్పారు.

వర్షాభావానికితోడు అహోరాత్రాల్ని నిల్వలుకూడా తరిగిపోయాయి. వ్యవసాయ పనులులేక వేదకార్మికులకు పని లేకుండా పోయింది, దాని తో దారిద్ర్యానికి గురియై పస్తులుండ వలసిన ప్రజలప ఖ్య వాటాటికిఅధికమవుతున్నది ఈ పరిస్థితులద్వస్థా హుస్నాబాద్ పంచాయతి సమితి ప్రాంతాన్ని వెంటనే అనావృష్టి ప్రాంతంగా ప్రకటించివిహాయక చర్యలు గైకొనాలని అయన విజ్ఞప్తి చేసారు.

సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో వర్ణ సంఘర్షణలు

సెయింట్ పీటర్స్‌బర్గ్, ఆగస్టు19(ఎ.పి.)

హింసాయుత చర్యలకు తలపడిన 600 మందిపైగా నీగ్రోలనుచెదరగొట్టడానికిగాను ఒకసాయుధశకటం బాష్పవాయువును ప్రయోగించినది.

మొన్న నిన్నరాత్రికూడాఇటువంటి సంఘటనలు జరిగాయి.

సెయింట్ పీటర్స్‌బర్గ్ దక్షిణంవైపు పార్కింగులో వర్ణకలహాలు చెలరేగాయి. కలహాలు జరిగిన ప్రాంతంలో రాత్రల్లా అప్పుడప్పుడుతుపాకులు శాల్పినచప్పుడు వినిపిస్తూనే ఉన్నది, 87 మందినిఈసందర్భంగా అరెస్టు చేసారు.

మార్క్సిస్ట్‌పార్టీ నుండి నిష్క్రమణకు కె.పి.గోపాలన్ నిర్ణయం

ట్రివేండ్రం, ఆగస్టు 19 (పి.టి.ఐ)

మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీలో సంభాషణ తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయించినట్టు కేరళ విధాన సభలోని ప్రముఖ మార్క్సిస్ట్ సభ్యుడు శ్రీ కె. పి. ఆర్. గోపాలన్ ప్రకటించారు.

నేడు ఆరంభమైన విధానసభ సమావేశాలకుకూడా హాజరుకానని అయన చెప్పారు.

అయితే ఐక్యసంఘటనలో కొనసాగుతానని అయన చెప్పారు.

రైల్వే సిబ్బందిపై అవినీతి ఆరోపణలు శీఘ్రగతిన పర్యాప్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యుఎన్ఐ)

ఉద్యోగులపై అవినీతి ఆరోపణలను శీఘ్రగతిని పర్యాప్తు జరిపించేందుకు రైల్వేలు తగుచర్యలు గైకొంటున్నట్టు రైల్వేశాఖమంత్రి శ్రీ సి.ఎమ్. పుణాచా నేడు లోక్ సభలో అర్జన్ అరోరా ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

ప్రస్తుతం పర్యాప్తు తదుపరిచర్యలు గైకొనడం జాప్యం జరుగుతున్నదన్న సభ్యుల అభిప్రాయంతో అయన ఏకీభవించారు.

విజిలెన్స్ కమిషన్ల ఉద్యోగులలోనే కొందరు అవినీతి పరులని శ్రీ జి.ఎ అహమద్ ఆరోపించగా, అధికారుల ఎంపిక చేసే విషయంలో చాలా కట్టుదిటంగా వ్యవహరిస్తున్నామని మంత్రి అన్నారు.

స్కూటర్ పైర్లకొరత ఉండబోదని కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ.)

రేపటి లో అవసరానికిమించి ఈరోజు స్కూటర్ పైర్లు ఉత్పత్తిఅగాలదని పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ నేడు రాజ్యసభలో వివరించారు.

ఈ సంవత్సరం 1,69,000 స్కూటర్ పైర్లు అవసరం అగాలనని అంచనా, అగా. మొదటిఅరుసెలలోనే 1 88,254 పైర్లు ఉత్పత్తి అయినవని ఇప్పుడున్న ఐదు ఫ్యాక్టరీలకుతోడు మరి రెండు కొత్త సంస్థలకు పైర్ల ఉత్పత్తికి అనుమతి చామనీ మంత్రి అన్నారు.

కొత్త సంస్థలకు రైల్వేస్లీపర్ల వల్ల పరిశ్రమలో మాద్యంరాదా అని శ్రీ బాబూభాయ్ పటేల్ ప్రశ్నించగా లాటరీపై జరిగినదని ఉత్పత్తి అవుతుంది పర్యాప్తడగలదని మంత్రి అన్నారు.

కొత్తపల్లి అగ్ని ప్రమాదంలో బాలిక దుర్మరణం

సిరిసిల్ల, ఆగస్టు 19

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా కొత్తపల్లి గ్రామంలో గత మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించి 10 పూరిళ్ళు దగ్ధమైనాయి. ఐదు సంవత్సరాల బాలిక అగ్నికి ఆహుతైనది సుమారు 20 వేల రూపాయల ఆస్తి నష్టమైనది.

ధరిపల్లిలో అనావృష్టి

ధరిపల్లి, ఆగస్టు 19

పెద్దవర్షాలు లేకపోయినా చిన్న చిన్న జల్లులు పడితే వాటి సహాయంతో పోయినాయని కూడా ఎండిపోతున్నదని, మెదక్ తాలూకా ధరిపల్లి గ్రామ ప్రాంతంలో దానివల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడినదని యువజన సంఘంవారు ఒక ప్రకటన చేసారు

ప్రజలు పనులు లేక పరిస్థితి ఏర్పడినదనీ వెంటనే ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి తగు సహాయక చర్యలు గైకొనాలనీ యువజన సంఘం వారు విజ్ఞప్తి చేసారు

విదర్భలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం ఆందోళన

అమరావతి పోలీసులతో విద్యార్థుల ఘర్షణ

నాగపూర్, ఆగస్టు 19 (పి.టి.ఐ)

అమరావతి పట్టణంలోనేడుహర్తాల్ సందర్భంగా పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదనీ, అయితే విద్యార్థులు రెండు రోజుల్ల గృహ దహనాలకు ప్రయత్నించారు. రోడ్లపై వాహనాల రాకపోకలకు అవరోధం కల్పించడానికి యత్నించారని విద్యార్థులరువ్విన రాళ్ళు తగిలిన ఫలితంగా 11మంది పోలీసులు సహా గురు హోంగార్డులు గాయపడినారనిపోలీసు అధికారి ఒకరు చెప్పారు.

విదర్భ ప్రాంతంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నెలకొల్పాలని విద్యార్థులు ప్రారంభించిన ఆందోళనసందర్భంగా విద్యార్థుల కార్యాచరణ సమితి పిలుపునుపురస్కరించుకొని ఈ హర్తాల్ జరిగినది.

ఉపమంత్రి శ్రీ మదన గోపాల్ అగ్రవాల్ ధమన్‌గాంవ్ రైలుస్టేషన్‌కు వచ్చినట్టు తెలిసినవిద్యార్థులు ఈ స్టేషన్ పై దాడిచేసారు. ఉపమంత్రి మరణించగానే బయట పడినారు కాని రైల్వే ఆస్తి నష్టపడినది.

ఆలోలాజిల్లా కరంజా పట్టణంలో విద్యార్థులుప్రభుత్వ కార్యాలయాలపై దాడిచేసి రాళ్లురువ్విరాని, రైల్వేస్టేషన్‌లో ఆస్తినిధ్వంసంచేసారు. పట్టణంలో కర్ఫ్యూవిధించారు.

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై కలెక్టర్ల సమావేశం పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 19

రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్లు యీ నెల 22, 23, 24 తేదీలలో ఇక్కడ సమావేశమౌతున్నారు.

గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ప్రారంభోత్సవానంతరం సమావేశం ఐదు అధ్యయన బృందాలుగా విభజించబడుతుంది

భూమిశిస్తు వసూలు, జిల్లాలలో వర్షాభావ పరిస్థితులు సివిల్ సరఫరాలు పారిశ్రామిక శాంతి వృద్ధి గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలు. జిల్లా అభివృద్ధిబోర్డులు మొదలైన అంశాలపై కూలంకషంగా చర్చలు జరిపి యీఅధ్యయనబృందాలు తగుసిఫారసులు రూపొందిస్తాయి. 23,24 తేదీలలో అధ్యయనబృందాలు రూపొందించిన నిర్దిష్టమైన పథకాలపై కలెక్టర్ల సమావేశం చర్చలు జరుపుతుంది.

జిల్లాలలో వర్షాభావ పరిస్థితులు పటిష్టపరిస్థితి ప్రధానంగా కలెక్టర్ల సమావేశంలో చర్చకు రాగలవని తెలుస్తున్నది.

వరంగల్‌లో మంచినీటి కొరత ఉండదని ఉమారెడ్డి ప్రకటన

వరంగల్ ఆగస్టు 19 (పి. టి. ఐ)

వరంగల్ పట్టణానికి ఎట్టి ఇబ్బంది లేకుండా ప్రజానికి మంచినీళ్ళు సరఫరా చేసేందుకు సరిపోయే నీళ్ళు ధర్మసాగర్ చెరువులో ఉన్నాయని వరంగల్ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఉమారెడ్డి తెప్పారు.

వర్షాలు పడకపోవడం ఆందోళన కలిగిస్తున్నప్పటికి పట్టణంలో మంచినీటి కొరత ఉండదని కలెక్టర్ యీ చెరువుమ తనిఖీచేసారని చైర్మన్ చెప్పారు.

నిత్యవైష్ణవ సంఘం ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 19

వైష్ణవనిత్యసంఘం ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన ఒకసభలో వైష్ణవ మతతత్త్వాలపై పలువురు ప్రసంగించారు. సభానంతరం శ్రీఆళ్వార్ స్వామి అధ్యక్షతన సంఘసభ్యులు సమావేశమై (ఆరి) దివాగిలో నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ ఎం. లక్ష్మీనారాయణస్వామి అధ్యక్షులు. శ్రీ కె.పరాంకుశాచార్యులు గౌరవ కార్యదర్శి, శ్రీ యం. నరహరి సహాయకార్యదర్శి శ్రీ యం. చెన్నమాచార్యులుగారు కోశాధ్యక్షులు. శ్రీ యుతులు; యం. కృష్ణ రంగం, యస్. వెంకటస్వామి, యస్. కృష్ణమాచార్యులు, టి. నారాయణస్వామి యం. కృష్ణమాచార్యులు, టి. రామాచార్యులు సభ్యులు.

పాకిస్తాన్ జర్నలిస్టు అక్రమ్‌ఖాన్ మరణం

న్యూఢిల్లీ ఆగస్టు 19 (యు.ఎన్.ఐ.)

పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖ పాత్రికేయుడు మౌలానా మహమ్మద్ అక్రమ్ ఖాన్ నిన్న సాయంత్రం ఢాకాలో మరణించారు. ఆయన వయస్సు 99 సంవత్సరాలు.

సారాప్రాగి మరణించిన వారిసంఖ్య 18కి పెరుగుదల

నూరత్, ఆగస్టు 19 (పి.టి.ఐ)

విషపదార్థాలు కలిపిన బాటుసారా త్రాగి మరణించినవారిసంఖ్య 18 వరకు పెరిగినది ఇందులో నలుగురు స్త్రీలు.

మొత్తం ఎనిమిదిమంది స్త్రీలతో సహా 36మందిని ఆసుపత్రిలో చేర్చారు.

మీ యింటిని
కలకలలాడుతూ
ఉండేలా చేసుకొనుటకు... మీకు నెరోలేక్
పెయింట్లు కావాలి

మీరు నెరోలేక్ పెయింట్లను కొంటే ఒకటో రకమైన వాటిని కొంటున్నారన్నది నిశ్చయము. నెరోలేక్ పెయింట్లను వేస్తే మీయిండ్లు కలకలలాడుతూ చాలా సంవత్సరాలు కొత్తదనివలెకనపడుతుంది. గోడలు పడకుండు, రంగు పెచ్చులుగా ఊడకుండు, ఎండుకంటె, నెరోలేక్ పెయింట్లు చాలా దృఢంగా, శ్రద్ధగా, ఎంతో పెచ్చు ప్రమాణములకు సరిపోయేలా, కఠినమైన శాస్త్రీయ పరీక్షలు జరపబడి తయారుచేయబడినవి. అందుబాటులోనున్న వివిధ రంగులలో లభించే వాటిలోంచి మీకు నచ్చిన దానితో వేసే పెయింటును కలకలలాడేలా చేసుకోండి!

గుడ్‌లేస్ నెరోలేక్ పెయింట్లు-మీరు కొనగలిగే వాటిలో ఒకటో రకమైనవి

గుడ్‌లేస్ నెరోలేక్ పెయింట్స్ లిమిటెడ్, పి. బి. నం. 699, పోర్టస్ బిల్డింగ్, హార్నిమ్ స్ట్రీట్, బొంబాయి-1.

INTERPUBGENFMA TL

గుడ్‌లేస్ నిరోలాక్ పెయింట్స్ లిమిటెడ్

6-9-7/8, సెక్రెటేరియట్ రోడ్, అమెరికన్ కల్చరల్ సెంటర్ ఎదుట సైఫాబాద్ హైదరాబాద్ (ఆ.ప్ర) ఫోన్: 32887

అక్రమ నిల్వచేసిన 1515 బస్తాల ఆహార ధాన్యాలు స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 19

కూకట్‌పల్లి దాపరి కర్నూలు, అనంతపురం, గుంటూరు జిల్లాలలో ఆకస్మికంగా నిల్వచేసిన, దొంగ రవాణా చేస్తున్న 1515 బస్తాల ఆహార ధాన్యాలను పోలీస్ ప్రత్యేక విభాగం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఆహారధాన్యాల విలువ 112వేల రూపాయలు. ఈ సందర్భంలో ఇంత వరకు నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు పోలీస్ ప్రత్యేక విభాగం మాపరిశీలకుడు చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
జన సంబంధ శాఖ
హైదరాబాద్

ప్రకటన

తెలంగాణ ప్రాంతంలో 15 సంవత్సరాల (అక్షరాస్యత పట్టభద్రులు) నిరక్షరుడుగలిగియున్న అభ్యర్థులమంచి పూర్తిగా శాస్త్రీయమైన పద్ధతులపైన రేడియో సూపర్ పవర్ నియమముతో 21-8-1968 తేది సాయంత్రం 5-00 గంటల వరకు అందునట్లుగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

వయస్సు, విద్యాయోగ్యతల వివరాలు, మరియు దరఖాస్తు ఫారాలను, సంచాలక్, జనసంబంధశాఖ, గాంధీ భవన్ ఎదుట, మొకర్జీ జాహిర్‌రోడ్, హైదరాబాద్-1 నుండి స్వయంగాగాని లేదా పోస్టుద్వారాగాని ఉచితంగా పొందవచ్చును.

బి. ఎస్. రామన్, ఐ. ఎ. ఎస్
సంచాలక్.
జనసంబంధశాఖ, హైదరాబాద్

వేలం అమ్మకం

ఉస్మానియా యూనివర్సిటీ, హైద్రాబాద్ యూనివర్సిటి ఇంజనీర్ ఉత్తర్వు ప్రకారం

1. పచ్చిక భూములు (కంచలు)
21-8-1968 బుధవారం

ఉ: 11-00 గంటలకు బిల్డింగ్స్ డివిజన్ కార్యాలయంలో వేలం చేయబడును

ప్లాన్లు, నిబంధనలతో భూముల వివరములు గల కరపత్రములు పంచిపెటబడుచున్నవి.

మదన్‌లాల్ - ప్రొప్రయిటర్
సెంట్రల్ ఆక్షన్‌హాల్,
సుల్తాన్‌బజార్, హైదరాబాద్
(A.A.)

వాయిదాలపై ట్రాన్సిస్టర్లు

నెలకు 10రూపాయలు చెల్లించి జపాన్ హెడ్‌లు అతి చవక 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ తీసుకోండి
ధర రు. 269/-



CAPITAL TRADERS (ABS).
P.B. 1477, DELHI-6.

కావలెను

హైదరాబాద్‌లో ప్రఖ్యాతి చెందిన పరిశ్రమలో సెక్యూరిటీగార్డు పదవికి సంవత్సరాల లోపు వయస్సు గల యువకులు కావలెను. మాజీ సైనికులకు ప్రాధాన్యతయివ్వబడును. దరఖాస్తులు 10 రోజులలో పోస్టుబాక్స్ నెం: 18 ఆంధ్రభూమి పంపవలెను

దమీన మధ్యరేఖ్యే
పెంచర్ నోటీస్

కాగజ్‌నగర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ సంవత్సరాల జనరల్ బాడీ సమావేశం నడుపుటకు నోటీసు పంపడం జరిగింది. సదరు సమావేశాలు మరియు రు: 2 టికెట్ 24-8-68 శనివారం 11-00 గంటల వరకు కరీంనగర్‌లో దిగువ తెల్పినవారి ఆఫీసు నుండి హైదరాబాద్ సెందర్లు తిరుగు టపాలో రిజిస్టర్ పోస్టుద్వారా పంపబడును. సదరు కంపెనీ వారి కార్యాలయంలోపు కమిటీ బాక్స్‌లో వేయవలెను. సదరు ప్రతి దిగువ తెల్పినవారి అడ్రెస్ "వాసి" కాని కూడలో కమిటీ సాడీ నడుపుటకు సెందరి అని పేర్కొని 24-8-68 మధ్యాహ్నం 15-00 గంటలలోలోపు పైన కార్యాలయానికి అందజేయవలెను. సదరు అదే రోజు మధ్యాహ్నం 15-30 న తెరవబడును. ఇతర వివరాలకు దిగువ వారితో సంప్రదించవలెను.

సెక్రటరీ జనరల్ సూపరింటెండెంట్
(కమ్ట్రోలర్)
కరీంనగర్
వయస్సు. 106/65

సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి భక్తులకు సూచనలు

హైదరాబాద్, ఆగస్టు 19

సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు యిలా తెలియచేస్తున్నారు:-

స్వామివారి హుండీలో వేయమని కోరుతూ భక్తులు మనియార్డర్ల ద్వారా డబ్బు పంపుతున్నారు. ఈ విధంగానే స్వామివారికి నిత్యభోగములు చేయించదలచిన భక్తులు కొన్నిసార్లు కూడా మన్నించడం జరుగుతుంది. దినమునకు భోగము కింద అయ్యే ఖర్చు రూ. 150. ఈ విలువకు సమానమైన బియ్యం నెయ్యి, పంచదార, బెల్లం మొదలైన అన్ని పదార్థాలను కాని లేదా ఈ విలువకు సమానమైన కొన్ని పదార్థాలను కాని భక్తులు పంపవచ్చు. ఈ విధంగా పంపిన పదార్థాలతో భోగములు చేయించి వారి పేరుమీద స్వామివారికి సమర్పించబడుతుంది. పదార్థాలు పంపదలచినవారు విశాఖపట్నం రామదాసు ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపించవచ్చు.

15 రోజుల ముందుగా వాతావరణ జోస్యం

పదేళ్లలో సాధ్యమని అమెరికా నిపుణుల అంచనా

వియన్నా, ఆగస్టు 19 (ఎ. పి)

రాగల 10 సంవత్సరాలలో ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా వారికి రెండు వారాలముందుగానే వాతావరణం ఎలా ఉండగలదో తెలుసుకొనడానికి సరిపడగల సమాచారాన్ని వాతావరణ ఉపకేంద్రాలు అందచేయగలవని అమెరికా అంతరిక్ష పరిశోధనశాఖ అధికారి ఒకరు నిన్న జోస్యం చెప్పారు.

శాంతియుత ప్రయోజనాలకోసం అంతరిక్ష పరిశోధనలు అనే అంశంపై ఐక్యరాజ్యసమితి ఉపసంఘ సమావేశంలో మాట్లాడుతూ ఆయన యీ విధంగా అన్నారు. యావత్ప్రపంచంలోని వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు అంతరిక్ష ఉపగ్రహాలు సమాచారం అందచేయడంవల్ల మరింత మెరుగైన పద్ధతులను యంత్రసామగ్రిని రూపొందించడం వల్ల యీవిధంగా ఎంతో కాలంముందుగానే వాతావరణం తెలియచేయడం సాధ్యమౌతుందని అమెరికా అంతరిక్ష శాఖ అధికారి విలియమ్ హార్ట్‌బర్గ్ చెప్పారు. వాతావరణ ఉపగ్రహాలు పోటాలు కూడా భూమికి వంగలవని అదికూడా ఇందుకు భాగంగా పనిచేస్తుందని హార్ట్‌బర్గ్ అన్నారు. గాలి, తడి, శక్తి వాతావరణ ఉష్ణం వంటివి మాత్రమే ఎప్పటికప్పుడు సేకరించి గాలిమార్గంలో ఎంత వేగంతో వయనిస్తున్నదో తెలుసుకోవడం వల్ల యీ విధంగా వాతావరణం ముందుగానే చెప్పడం సాధ్యమౌతుందని ఆయన వివరించారు.

నాలుగవ ప్రణాళికలో చేర్చే సాంఘిక సంక్షేమ పథకాల రచనకు సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ప్రణాళికలలోసాంఘిక సంక్షేమ పథకాలు ఎలా అమలు జరిగింది. సమీక్షించి 1969-70 నుంచి ఆరంభమయే చతుర్థ ప్రణాళికలో చేర్చే నిమిత్తం సాంఘిక సంక్షేమ కార్యక్రమాలమరూపొందించడంలో సలహాలుఇవ్వడానికిగాను భారత ప్రభుత్వం సమీక్షా సంఘాన్ని ఏర్పాటు చేసింది పది సంవత్సరాలలో అమలు జరగవలసిన కార్యక్రమాలను గురించే ఈ సంఘం సూచనలు చేస్తుంది. ఈ సంఘానికి ప్రణాళికా సంఘ సభ్యులు డాక్టర్ బి. డి. నాగచౌధరి అధ్యక్షులు దేశంలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుతున్న సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఈ రంగంలో కృషి చేస్తున్న ప్రయివేటు సంస్థలకు చెందిన పలువురు ప్రతినిధులు ఈ సంఘంలో సభ్యులుగా నియమితులయ్యారు. వారు పంపాలనా సిబ్బంది ఆయా సంస్థలు ప్రణాళికా కార్యక్రమాలను మరింత కట్టుదిట్టంగా అమలు పరచేలా చేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడా ఈ సంఘం సూచనలు చేస్తుంది. సాంఘిక సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ విధానం రూపొందించే విషయంలో ఈ సంఘం తమ అభిప్రాయాలను తెలియచేస్తుంది. అవాధులకు సరూపంలో కనిపిస్తున్న సమాయం అందచేయడం అవసరమైనా కూడా ఈ సంఘం పరిశీలనకు విలువైనదిగా నియమితులయ్యారు. పరిపాలనా సిబ్బంది ఆయా సంస్థలు ప్రణాళికా కార్యక్రమాలను మరింత కట్టుదిట్టంగా అమలు పరచేలా చేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడా ఈ సంఘం సూచనలు చేస్తుంది. సాంఘిక సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ విధానం రూపొందించే విషయంలో ఈ సంఘం తమ అభిప్రాయాలను తెలియచేస్తుంది. అవాధులకు సరూపంలో కనిపిస్తున్న సమాయం అందచేయడం అవసరమైనా కూడా ఈ సంఘం పరిశీలనకు విలువైనదిగా నియమితులయ్యారు.

కాశ్మీర్ వెళ్ళిన విహార యాత్రికులు 25న నగరానికి తిరిగిరాక

హైదరాబాద్, ఆగస్టు 19

జనసంబంధశాఖ ఆధ్వర్యాన యీ నెల 10వ తేదీన, శ్రీనగరు విహార యాత్రపై ప్రత్యేకరైలులో హైదరాబాదునుండి బయలుదేరి వెళ్ళిన యాత్రికులు, ఆగ్రా మథుర ఢిల్లీలను సందర్శించి, శ్రీనగర్ వెళ్లారు. ప్రకృతిసౌందర్యాన్ని, చారిత్రక ప్రదేశాలను తిలకించిన యాత్రికులు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అనుభవించారు. శ్రీనగర్ నుండి బయలుదేరి వారు చండీగఢ్, భాక్రా నంగల్ దర్శించి 26వ తేదీన హైదరాబాదు తిరిగివస్తారు. ప్రముఖ యాత్రా స్థలాలనుచూడడమేగాక అనేకమంది యాత్రికులు ఆగ్రా మథురలలో సానిర్లు కూడాకొనుగోలు చేశారు.

రాష్ట్రంలో భూకంపంపై చలనచిత్రం

తాష్కెంట్, ఆగస్టు 19

1966లో సంభవించిన తాష్కెంటు భూకంపంపై తయారుచేయబడినవూ రైతాక్యుమెంటరీ చిత్రం ఇక్కడవిడుదల చేయబడింది ఆ చిత్రంలో భూకంపం దృశ్యాలూ, దాని ఫలితంగా కలిగిన నష్టాలూ అనగరవు పునర్నిర్మాణ కార్యక్రమం. ఈ విషయంలో ఉజ్బెకిస్తాన్‌కు సహాయపడడానికి అన్ని సోవియట్ రిపబ్లిక్‌లనుం వచ్చినవారిచేసేవారి కార్యకలాపాలు వగైరా అన్నీ చూపించబడుతున్నాయి. తాష్కెంట్ నగరవాసుల ధైర్యసాహసాలను, సోవియట్ ప్రజల సోదరమైతిని చిత్రంలో మరపురాని దృశ్యాలు ఎన్నో అచిత్రంలోవున్నాయి.

న్యాయస్థానాల తీర్పులపై పర్యాప్త పద్ధతిని నిర్దేశిస్తూ బిల్లుఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

సుప్రీం కోర్టు లేక హైకోర్టు న్యాయస్థానాల ప్రవర్తన, సమస్థానాలపై పర్యాప్త జరిపి, రాష్ట్ర పరిశీలన పార్లమెంటు నిర్దేశించిన విషయాలలో అనుసరించవలసిన పద్ధతిని నిర్దేశిస్తూ లోక్‌సభ నేడు ఆమోదించింది.

యాత్రికాకర్షణకై సెట్ క్లబ్బుల స్థాపనకు మద్రాస్ ప్రభుత్వ విముఖత

మద్రాస్, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ)

విదేశీయాత్రికులను ఆకర్షించే నిమిత్తం "సైట్ క్లబ్బులను" నెలకొల్పడం మద్రాసు ప్రభుత్వానికి సమ్మతంకాదని ముఖ్యమంత్రి శ్రీ సి.ఎన్. అన్నాదురై అసెంబ్లీలో ప్రకటించారు.

యాత్రికులను ఆకర్షించేందుకు సైట్ క్లబ్బులను నెలకొల్పాలని కేంద్రమంత్రి సూచించినట్టు తనకు తెలుసునని ఆయన అన్నారు.

మద్రాసులోని క్లబ్బులలో హోటళ్ళలో ఎలాంటిసౌకర్యాలు ప్రదర్శిస్తున్నారో స్వయంగా తనకు తెలియదని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ విజయగమ్ ప్రశ్నకు సమాధానమిస్తూ తిరుచరాపల్లిలో అసత్య సౌకర్యాలు ప్రదర్శించినందుకు ఇద్దరు స్త్రీలపై కేసులుపెట్టి చెరి 25 రూపాయలు జరిమానా విధించారని ముఖ్యమంత్రి వివరించారు.

ఈలాంటిసౌకర్యాలు మద్రాసుక్లబ్బులలో ప్రదర్శిస్తున్నవాటికన్నా అసత్యంకాదని కార్మాట్ జిల్లా కలక్టర్ చేసిన ప్రకటనను ఒకసభ్యుడు ప్రస్తావించగా. ఆయన వాస్తవగురించి తనకు తెలియదని విదేశీయాత్రికులను ఆకర్షించే నిమిత్తం దేశంలో సైట్ క్లబ్బులు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి ఒకరుసూచించినట్టు తనకు తెలుసునని శ్రీఅన్నాదురై అన్నారు.

నృత్యప్రదర్శనలు సభ్యతాపద్ధతులు మీరినటు ఫిర్యాదువచ్చినపుడు పోలీసులు చర్యలు తీసుకోనగలరని ముఖ్యమంత్రి అన్నారు.

జాతీయాదాయం 67లో 9 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ)

1967-68 సంవత్సరంలో జాతీయాదాయంఅంతకుముందు సంవత్సరంకంటె 9 శాతం హెచ్చినదని దేశంలో వ్యవసాయోత్పత్తి అధికం కావడమే దీనికి కారణమని ఉపప్రధాని మొరార్జీ దేసాయి లోక్‌సభలో యస్. జి. దామని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

జాతీయాదాయం పెరగడానికి పారిశ్రామిక రంగం ఏ విధంగానూ దోహదం చేయలేదని ఆయన చెప్పారు.

పైగా పారిశ్రామిక రంగంలో పెక్కు విభాగాలలో ఉత్పత్తి పడిపోయినదని ఆయన చెప్పారు.

అమీరుపేట యువక సేవాదళ్ ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 19

అమీర్ పేట యువయువక సేవాదళ సభ్యులు ఈ నెల 11వ తేదీన ఆంజనేయస్వామి దేవాలయం మాజీకౌన్సిలర్ అధ్యక్షత సమావేశమైనారు.

శ్రీ ప్రభాకరరావు పంచగిస్తూ సేవాదళ్ చేయవలసిన సంఘసేవను గురించి క్లుప్తంగా చెప్పారు. కరువులు, వరదలు, అగ్నిప్రమాదములు సంభవించినప్పుడు ప్రతియువకుడు ముందుకువచ్చి ధనాన్ని ధాన్యాన్ని వస్త్రాలను సేకరించి ఆయా ప్రాంతములకు పంపాలని. వీలైనన్నియాగా సేవచేయుటకు పనిచేస్తులై వుండాలన్నారు. ప్రతియింటిముందు లేదా ప్రతి బస్తీముందు దేహదారుఢ్యముగల యువకులు కొంతమంది ముందునకొచ్చి దేశరక్షణ సంస్థలయందు చేరి దేశాన్ని కాపాడాలన్నారు.

ఉపన్యాసముల తదనంతరము సేవాదళ్ ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షులు శ్రీ ఎ. గోపాలరావు, ఉపాధ్యక్షులు శ్రీ వి. ప్రభాకరరావు, కార్యదర్శి శ్రీ కె. రాములు, ఉపకార్యదర్శి శ్రీ కె. రామలింగం, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ ఆర్. రవీందర్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ పి. కృష్ణ, కోశాధికారి శ్రీ ఎ. దేవేందర్ రావు, శ్రీ ప్రభాకరెడ్డి, శ్రీ శ్రీనివాస్, శ్రీ పాండు, శ్రీ రాజేష్, శ్రీ ఎం. సత్యనారాయణ, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ శాంతి, శ్రీ యాదగిరి కార్యవర్గ సభ్యులు.

కళ్యాణి

నిజామాబాద్ జిల్లాఎల్లారెడ్డితాలూకా కళ్యాణి గ్రామంలో గ్రామ సేవక సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినవి. దిదువ పేర్కొన్నవారు ఎన్నికైనారు.

శ్రీ రాజిపన్ అధ్యక్షుడు శ్రీ కె. అగయ్య ఉపాధ్యక్షుడు యం. కాశయ్య ప్రధానకార్యదర్శి శ్రీ యం. సాయిరెడ్డి అలి. సంయుక్త కార్యదర్శి షేఖ్ హైదర్ క్రీడావిభాగంకార్యదర్శి దత్తు కోశాధికారి.

శంకరంపేట

మెదక్ జిల్లాలోని శంకరంపేట గ్రామములో యువజన సంఘం ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులు మోహన్, ఉపాధ్యక్షులు నిలకంఠం, కార్యదర్శిగంగయ్య, కోశాధికారి రాజయ్య ఆటలనిర్వాహకుడు వేణాజీ ఉపసంఘంలో కార్యదర్శి సత్యయ్య కార్యనిర్వాహక సభ్యులు సుబ్బయ్య, యాదగిరి, రాములు వెంకయ్య.

ఇంకా క్లిష్టంగానే ఉన్న విదేశీ మారక ద్రవ్యస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ)

గతసంవత్సరంతో పోల్చితే, మన దేశం విదేశమారక ద్రవ్యం నిల్వల పరిస్థితి కొంతమెరుగైనప్పటికీ ఈ సంవత్సరం కూడా పరిస్థితి క్లిష్టంగానే ఉన్నదని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి లోక్‌సభలో శ్రీ యన్.సి. ఝా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియచేశారు.

గత సంవత్సరం తొలిఆరుమాసాలతో పోల్చితే ఈ సంవత్సరం పూర్వార్థంలో దిగుమతులు తగ్గినవని అయినప్పటికీ లోటుఇంకా పెద్దగానే ఉన్నదని ఆయన చెప్పారు.

భద్రాచలం సంస్కృత పాఠశాల ప్రారంభోత్సవం

భద్రాచలం, ఆగస్టు 19

స్థానికంగా శ్రీరామ దేవస్థానంవారి ఆధ్వర్యాన్న నడుపబడు సంస్కృత పాఠశాలకు దేవస్థానం ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎల్. రాజారావు ప్రారంభోత్సవం చేసారు. శ్రీ యస్. జి. టి. వరదాచారి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇటీవల పత్రికల ద్వారా భద్రాచలం క్షేత్రంలోను, దేవాలయంలోను పరిశుభ్రతను గూర్చి శ్రీ గౌతు లచ్చన్న చేసిన విమర్శకు జవాబుగా శ్రీ ఎల్. రాజారావు మాట్లాడుతూ పరిశుభ్రత విషయంలో ఒక్క దేవస్థానానిదే బాధ్యతగాదని స్థానిక పంచాయతీబోర్డు వారికిగూడా యిందులో భాగమున్నటు తెలియజేశారు. అయితే యీ పరిస్థితి స్థానికంగాయున్నద్వంద వాలనంవల్ల ఏర్పడినట్లు చెప్పారు.

ప్రారంభోత్సవ సందర్భంలో మాటాడుతూ దేవాయలయం ప్రస్తుతం పడివేంచే ఖాంటీనుకు వేరేభవనాన్ని నిర్మించుటకు ఏర్పాట్లుజరుగుతున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం దేవాలయం ఆదాయం రూ. 45 వేల నుండి లక్షరూపాయలకు పెరిగినట్టును, ఆదాయం పెరిగినకొద్దీ యాత్రికుల సౌకర్యాల అభివృద్ధికి కృషిచేయగలమని చెప్పారు. అయితే యిందులో ప్రజల సహకారం అమితంగా కావలని కోరారు. దేవాలయం ఆదాయంలో యికనుండి 50% శాతం ఉద్ధరణ కార్యక్రమాలకు కేటాయించేందుకు ఏర్పాటైనట్లు తెలియజేసారు. దేవాలయ అభివృద్ధిలో తోడ్పాటుకు ముఖ్యమంత్రి యిచ్చిన హామీ దృష్ట్యా ఆయనను అభినందించారు.

దేశంలో హిందీ ప్రచారం గురించి మాట్లాడుతూ మదరాసు డి. యం. కె ప్రభుత్వం 80,000 మంది హిందీ ఉపాధ్యాయులను ఈ బరరఫ్ చేయడాన్ని విమర్శించారు. దేశంలో సుమారు లక్షమంది హిందీ ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలియజేశారు.

శ్రీ యస్. జి. టి. వరదాచారి అధ్యక్షోపన్యాసంలో యిటీవల వాలేరులోజరిగిన కేంద్ర సంస్కృత కమిషన్ వారినిమావేశంలో దేశమంతటి ఒకే పద్ధతిమీద సంస్కృతలోధనాపద్ధతిని రూపొందించడానికి ప్రతిపాదించబడిందని చెప్పారు. దీనికి 6 వేల ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తూందని తెలియజేసారు.

శ్రీమతి విమలాదేవి యం. ఎల్. ఏ యీ ప్రారంభోత్సవానికి హాజరైనారు

కేరళలో వరదబాధితుల సహాయార్థం 3 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

ఇటీవల వరదలపల్ల ఏర్పడిన పరిస్థితి నెదుర్కోవడానికి కేరళ రాష్ట్రానికి కేంద్రం కోటి రూపాయలు సంజూరు చేసినట్టు ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఆ రాష్ట్రం 3 కోట్ల 69 లక్షలు కోరినదనీ, ఆ రాష్ట్రం సందర్శించనచ్చిన కేంద్ర అధికారుల అధికారి సూచన రీత్యా మూడుకోట్ల రూపాయలమేరకు సహాయంగా అందించదలచామనీ నిర్ణయించామనీ. సహాయ కార్యక్రమాలకు నిధులు ఖర్చు జరుగుతున్న కొద్దీ ఈ మొత్తం క్రమేణా అందగలదని ఆయన అన్నారు.

మంత్రుల పర్యటన

నిజామాబాదులో శాఖమంత్రి, శ్రీ శేషగిరిరెడ్డి, ఆగస్టు 20వ తేదీన హైదరాబాదునుండి బయలుదేరి కడెం ప్రాజెక్టు సందర్శనకు ఆగస్టు 21వ రాజధానికి తిరిగి వస్తారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ స్వర్ణోత్సవాల కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ఐక్యరాజ్యసమితి శాఖలకు ప్రత్యేక అనుబంధ సంస్థలలో ఒకటైన అంతర్జాతీయ కార్మికసంస్థ ఏర్పాటై 1969 అక్టోబరులో 50 సంవత్సరాలు నిండుతాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ఆ సంస్థలో సభ్యత్వంగల దేశాలన్నిటిలోనూ వేడుకలు జరుపబోతున్నారు.

భారత దేశంలో ఈ సంస్థ స్వర్ణోత్సవాలను నిర్వహించడానికి ప్రభుత్వాధికారులతోనూ, కార్మికుల యజమానుల ప్రతినిధులతోనూ జాతీయస్థాయి సంఘం ఒకటి ఏర్పాటయి ది. ఉత్సవాలను ఎక్కడ ఎప్పుడు ఏవిధంగా జరపాలో నిర్ణయిస్తూ సవివరమైన కార్యక్రమం కూడా తయారయింది. ఈ దేశంలో ఈ స్వర్ణోత్సవ కార్యక్రమం మొదలవుతూన్న తరుణంలోనే ఈ సంస్థ డైరెక్టర్ జనరల్ డేవిడ్ ఎ. మోర్స్ 1968 ఆగస్టు 26, 29 తేదీలమధ్య మన దేశంలో పర్యటించవస్తున్నారు. మన ప్రభుత్వ ఆహ్వానంపై 26వ తేదీన ఉదయం మన దేశం వస్తున్న ఆయన రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, ఉపప్రధానమంత్రిని, కలుసుకుంటారు. పనిలో భద్రత, కార్మిక సంఘాల గుర్తింపు" అన్న అంశం గురించి ఏర్పాటయ్యే గోష్ఠి సమ్మేళనంలో ఉపన్యాసిస్తారు. 27వ తేదీన రేడియోలో ప్రసంగిస్తారు.

మర్నాడు విజ్ఞానభవనంలో జరిగే సభలో ఉపన్యసిస్తారు. కార్మికసంఘాల ప్రతినిధులను కలుసుకుంటారు. కొన్ని శిక్షణ సంస్థలను సందర్శిస్తారు.

రక్షణ మంత్రికి త్రివిధ సేనాధిపతుల జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

రక్షణ శాఖమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ జన్మదినోత్సవ సందర్భంగా త్రివిధ సేనాధిపతులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

సైనిక సిబ్బంది ప్రధాని జనరల్ పి.పి. కుమారమంగళం పంపిన సందేశం "మీ జన్మదినోత్సవ సందర్భంలో: సైన్యంలో వివిధ హోదాలలో పని చేస్తున్నవారి తరపున మీకు హార్దిక శుభాకాంక్షలు అందచేయగోరుతున్నాను మీకు దీర్ఘకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మా ఆకాంక్ష.

నౌకాదళ సిబ్బంది ప్రధాని అడ్మిరల్ ఎ.కె. చటర్జీ తంత్రింది సందేశం పంపారు

"మీ జన్మదినోత్సవ సందర్భంలో నౌకాదళంలోని అధికారులు, ఇతరుల తరపున హార్దిక శుభాకాంక్షలు తెలుపగోరుతున్నాను. మీరు దీర్ఘకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లి ఇకముందు కూడా మాకు మార్గదర్శకులుగావుండాలని మా ప్రగాఢవాంఛ. మా ప్రార్థన. వైమానిక సిబ్బంది ప్రధాని ఏర్ చీఫ్ మార్షల్ అర్జన్‌సింగ్ పంపిన సందేశం

"మీ జన్మదినోత్సవ సందర్భంలో నా తరపున విమానదళంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారితరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అందచేయగోరుచున్నాను.

"సమరవంతమైన మీ నాయకత్వం క్రింద మేము భవిష్యత్తును ఆత్మవిశ్వాసంతోనూ దృఢ సంకల్పంతోనూ ఎదుర్కొనగలము. శాంతికాలంలోనూ, అత్యవసర పరిస్థితులలోనూ, పరిహద్దులను ఉల్లంఘించిన సందర్భాలలోనూ, దేశానికి సేవచేయటానికి విమానదళం ఎల్లప్పుడూ, సిద్ధంగానే వుంటుందని నేను, ఈ అవకాశం తీసుకుని హామీ యివ్వగోరుచున్నాను.

గుజరాత్‌లో మళ్ళీ రైళ్ళ రాకపోకలు

సూరత్ ఆగస్టు 19 (యుఎన్ఐ)

పరిహేమరోలఅల్లరిలో నిలిచిపోయిన గుజరాత్ సూరత్ రైళ్లు రెండవ రోజు నుండి మళ్ళీ పాక్షికంగా ప్రారంభమవుతున్నాయి.

తెరచాప పడవల జాతీయ పోటీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

తెరచాప పడవలను నడపడంలో తొమ్మిదవ అఖిలభారత స్థాయి పోటీలు పూనా సమీపానగల ఖడక్‌వాస్లా దగర 1968 ఆగస్టు 22 నుండి 25 వ తేదీ వరకు జరుగుతాయి. పడవ పోటీలను నిర్వహించే 27 క్లబ్బులకు చెందినవారు సూటిఅరవై మంది ఈ పోటీలలో పాల్గొంటారు. పోటీలలో గెలుపొందినవారికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ బహుమతులను అందజేస్తారు నాలుగు రోజు పోటీలను ఆమె తిలకిస్తారు కూడా.

రుణాలవసూలు నిలిపి వేయాలని ప్రపంచ బ్యాంకును కోరబోము

లోక్‌సభలో మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ) అవసరం ఉన్నప్పుడే అప్పు తెచ్చుకుంటూ ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చుకున్న మని శ్రీ మొరార్జీ సమాధానమిచ్చారు.

"ప్రపంచ బ్యాంకు వారు మన దగ్గరకు వచ్చి అప్పు ఇస్తామనడం కాదు. మనమే వారివద్దకు వెళ్ళి అప్పు తెచ్చుకుంటున్నాం." అని కూడా శ్రీ మొరార్జీ అన్నారు.

పెట్రోలు ధర పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

చమురు కంపెనీల ఒత్తిడికి లొంగి, పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుదలకు ప్రభుత్వం అనుమతిస్తున్నదన్న ఆరోపణను పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీ కె. రఘురామయ్య నిరాకరించారు.

హైదరాబాద్‌లో ఇటీవల పెట్రోలు ధర లీటర్‌కు 1.08 రూపాయల నుండి 1.06కు పెరగడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మకం పన్ను పెంచడమే కారణమని మంత్రి వివరించారు.

ప్లాస్టిక్ రాగితం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు. ఎన్ ఐ.)

లండన్‌లో ఒక కంపెనివారు ప్లాస్టిక్‌తో రాగితంతయారుచేసారు ఈరాగితం నూనెలోగాని నీళ్ళలోగాని పాడదు. మామూలురాగితం కంటే ఎన్నో రెట్లుమన్నిక ఎక్కువ. మామూలుగా చించలేము మామూలురాగితంవలె ప్రెస్సులో నయినా దీనిపై ముద్రించవచ్చు. అట్టు రాగితంవలె ఉంటుంది. ఈ రాగితానికి "పాలిఆర్ట్" రాగితం అని నామకరణం చేసారు.

జవుళి మిల్లులకు బొగ్గు సరఫరా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (యు. ఎన్. ఐ)

నిమిషానికి బొగ్గు నిల్వలను ప్రత్యేకించి ఏర్పాటు చేసుకోవడంద్వారా అవసరమైన జవుళి మిల్లులు ఇతర మిల్లులకు మండి శాఖాశిక్షణ సరఫరాలు పొందేలా సదుపాయం కల్పించుకోవలసిందని అహమదాబాద్‌లోని వస్త్రాల మిల్లులవారికి సూచించినట్టు రైల్వేల మంత్రి శ్రీ పూనా చాలా అన్నారు బొగ్గు కంట్రోల్ రద్దుకు పూర్వం అట్టి ఏర్పాటు ఉండేదని ఆయన అన్నారు.

అహమదాబాద్ జవుళి మిల్లులకు బొగ్గు సరఫరాకుతగినన్ని వేగన్లు అందలేదన్న ఆరోపణను ఖండిస్తూ గత మార్చి నెల వరకు కూడా నెలకు 2240 వేగన్లవంతున కేటాయించామని మంత్రి ఉన్నారు.

నిజామాబాదు పురపాలక సంఘం

నెం (8011) తేది 18-8-1968

ప్రకటన

నిజామాబాదు ప్రజలకు తెలియజేయడమేమనగా పురపాలక సంఘం వారు 22-7-1968 తేదీన 214 గా గల తీర్మానములో ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టములోని 81 (2) సెక్షను ననుసరించి ఈ పట్టణములో 1-4-1968వ తేదీ నుండి వాహనముల పన్నును ఈ క్రింద చూపబడిన షెడ్యూలు ప్రకారము విధించుటకు తీర్మానించిరి.

షెడ్యూలు

వరుస నెం.	వాహనముల పేర్లు	విధించబడుచున్న పన్నురేటు
1.	బాలుగు చక్రములు, స్ప్రింగు లేక స్ప్రింగు వలె పనిచేయు ఏయితరపరికరములు గలది ఒకటి లేక ఒకటికంటె ఎక్కువ జంతువులచే లాగబడు ప్రతి వాహనమునకు	రు. 15-00 లు
2.	రెండుచక్రములుకలిగి స్ప్రింగు లేక స్ప్రింగు వలె పనిచే

అకౌంటెంట్ జనరల్ కార్యాలయం

ఒరిస్సా, భువనేశ్వర్

అప్పర్ డివిజన్ గుమస్తాలు/ లోవర్ డివిజన్ గుమస్తాల కాళ్యాలకు పదవులకు నిర్ణీత ఫారంలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

కనీస విద్యాయోగ్యతలు:

(1) అప్పర్ డివిజన్ గుమస్తాలు: యూనివర్సిటీ డిగ్రీ. (జనరల్) 60% అంతకు పైన మార్కులు పొందినవారు మరియు షెడ్యూల్డ్ జాతుల/ తరగతుల అభ్యర్థులు డిగ్రీ పరీక్షలో అర్హత గేట్ లో 45% అంతకు ఎక్కువ మార్కులు పొందినవారు మాత్రమే దరఖాస్తులు పంపవలెను. (2) లోవర్ డివిజన్ గుమస్తాలు :- మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష- లోవర్ డివిజన్ గుమస్తాగా నియామకమునకు అదనపు యోగ్యతగా టైపు రైటింగ్ పరీక్ష లించి. అదికోపాముఖ్యం యివ్వబడును టైపు రైటింగ్ లో నిముషానికి 30 పదముల వేగం కలుగకుండా లోవర్ డివిజన్ గుమస్తాగా నియామకం అయిన వ్యక్తులు, టైపు రైటింగ్ లో నిముషానికి 30 పదముల వేగం పొందే వరకు అటి వారికి జీతం స్కేలులో ఇంక్రిమెంట్లు గాని, గ్రేడులో శాశ్వతం చెయ్యబడుట గాని జరుగదు మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో జనరల్ అభ్యర్థులు 60% అంతకు ఎక్కువ మార్కులు, షెడ్యూల్డ్ తరగతులు/ జాతుల అభ్యర్థులు 40% అంతకు ఎక్కువ మార్కులు పొందినవారే దరఖాస్తులు పంపవలెను.

వయఃపరిమితి: అప్పర్ డివిజన్ గుమస్తాలు: 17-11-68 తేదికి 18 సం. ల నుండి 31 సంవత్సరాలు (షెడ్యూల్డ్ తరగతుల/ జాతులకు 36 సంవత్సరాల వరకు) ఉద్యోగ లోపుండి తిరిగివేసిన వారికి, కాందిశీకులు. స్వర్గీయులు, మరియు గోవా, డామన్, డయ్యాం కాందిశీకులు తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు కేవ్యా టా గవ్యిశా.ఉగాండ జాంబియాలో ప్రభుత్వ సర్వీసులలో వున్న భారతీయులు, మరియు రాజ్యాంగం మార్పుల వల్ల ఇండియాలో కలిసిపోయిన వారు, 1-1-64 తేదీ అటు తర్వాత మార్చు పాకిస్తాన్ నుండి వలస వచ్చిన కాందిశీకులు. 1-6-63 మరియు 1-11-64 తర్వాత బర్మా, సిలోన్ నుండి వలస వచ్చినశరణార్థులకు ఉన్నత వయః పరిమితుల సడలింపు గలదు.

జీతం (1) అప్పర్ డివిజన్ గుమస్తాలు: రూ: 130-5-16.-8-200-ఇ.బి. 8-256-ఇ.బి-290-10-300. ఒక సంవత్సరం సర్వీసు పూర్తి కలిసిన తర్వాత నిముషానికి డిక్టేషన్ మెటల్ యాయం చేయు పరీక్షప్యాసయిన తర్వాతఅప్పర్ డివిజన్ గుమస్తాలకు నెలకు రూ: 15C/- ఉన్నత జీతం యివ్వబడును. కాయం చేయుట యీ పరీక్షలో ఉత్తీర్ణతకు లోబడి ఎలిగా ప్రకారం- పుట్టి (2) లోవర్ డివిజన్ గుమస్తాలు: రూ: 110-3-131-4 166- ఇ.బి.-4-175-6-180 ఇది కాకా. కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చిన రెట్ల ప్రకారం అలవెన్సు డిపార్టుమెంటల్ పరీక్షలు ప్యాసయ్యే యెడల ముందు అవకాశాలు వుంటాయి.

పూర్తి అడ్రసు సాంపులు గల కవరు పంపియెడల దరఖాస్తు ఫారాలు పంపబడును. దరఖాస్తులు అభ్యర్థి స్వదస్తూరితో అన్ని వివరాలను పేర్కొంటూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారికి (పదవిని మాత్రమే పేర్కొనకూడదు) 17-9-68లోపు పంపవలెను, కవరు పైన "ఒరిస్సా అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో అప్పర్ డివిజన్/ లోవర్ డివిజన్ గుమస్తా పదవికి దరఖాస్తులు" అని పేర్కొనవలెను. షెడ్యూల్ తరగతుల/ జాతుల విషయంలో ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం ప్రయాణ ఖర్చులు చెల్లించబడును మిగతా వారు తమ స్వంత ఖర్చులతో పంపవలెనని తెలియజేస్తూ లో జరిగే వాకాంక్షలకు హాజరుకావలెను. అప్పర్ డివిజన్ గుమస్తాలకు రెండవ పత్రిక పరీక్ష: (1) జనరల్ ఇంగ్లీషు (సంగ్రహం) సమ్మరీలు (వ్రాయుట లేఖలు) వ్రాయుట మరియు డిక్షన్ ప్రశ్నలు పరీక్షకు సుమారు 2 1/2 గంటలు. (II) సాధారణ గణితము మరియు జనరల్ నాలెడ్జ్ 1 1/2 గంటలు.

లోవర్ డివిజన్ గుమస్తాల పరీక్ష:

(1) జనరల్ ఇంగ్లీషు మరియు జనరల్ నాలెడ్జ్ -2 గంటలు; (II) టైప్ - రైటింగ్ - 10 నిముషాలు. (వాకాంక్షిత తేదీని అభ్యర్థులకు విడిగా తెలియజేయబడును

అంచనా ఖాళీలు అప్పర్ డివిజన్ గుమస్తాలకు 10 లోవర్ డివిజన్ గుమస్తాలకు 15 పోటీలోనుండి 9/10. మరియు 8/9 పదవులు షెడ్యూల్డ్ తరగతులకు జాతుల అభ్యర్థులకు రిజర్వు యెడల రిజర్వు చేయబడి వున్నవి. ఈ యెడల యీ ఖాళీలు బహిరంగ పోటీ ఎన్నికైన అభ్యర్థులను అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారి నిర్వహణలో వున్న కార్యాలయములలో నియమించి లేదా అపాయింట్ అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారికి (పదవిని మాత్రమే పేర్కొనకూడదు) 17-9-68లోపు పంపవలెను, కవరు పైన "ఒరిస్సా అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో అప్పర్ డివిజన్/ లోవర్ డివిజన్ గుమస్తా పదవికి దరఖాస్తులు" అని పేర్కొనవలెను. షెడ్యూల్ తరగతుల/ జాతుల విషయంలో ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం ప్రయాణ ఖర్చులు చెల్లించబడును మిగతా వారు తమ స్వంత ఖర్చులతో పంపవలెనని తెలియజేస్తూ లో జరిగే వాకాంక్షలకు హాజరుకావలెను. అప్పర్ డివిజన్ గుమస్తాలకు రెండవ పత్రిక పరీక్ష: (1) జనరల్ ఇంగ్లీషు (సంగ్రహం) సమ్మరీలు వ్రాయుట లేఖలు వ్రాయుట మరియు డిక్షన్ ప్రశ్నలు పరీక్షకు సుమారు 2 1/2 గంటలు. (II) సాధారణ గణితము మరియు జనరల్ నాలెడ్జ్ 1 1/2 గంటలు.

లోవర్ డివిజన్ గుమస్తాల పరీక్ష:

(1) జనరల్ ఇంగ్లీషు మరియు జనరల్ నాలెడ్జ్ -2 గంటలు; (II) టైప్ - రైటింగ్ - 10 నిముషాలు. (వాకాంక్షిత తేదీని అభ్యర్థులకు విడిగా తెలియజేయబడును

అంచనా ఖాళీలు అప్పర్ డివిజన్ గుమస్తాలకు 10 లోవర్ డివిజన్ గుమస్తాలకు 15 పోటీలోనుండి 9/10. మరియు 8/8 పదవులు షెడ్యూల్డ్ తరగతులకు జాతుల అభ్యర్థులకు రిజర్వు యెడల రిజర్వు చేయబడి వున్నవి. ఈ యెడల యీ ఖాళీలు బహిరంగ పోటీ ఎన్నికైన అభ్యర్థులను అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారి నిర్వహణలో వున్న కార్యాలయములలో నియమించి లేదా అపాయింట్ అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారికి (పదవిని మాత్రమే పేర్కొనకూడదు) 17-9-68లోపు పంపవలెను, కవరు పైన "ఒరిస్సా అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో అప్పర్ డివిజన్/ లోవర్ డివిజన్ గుమస్తా పదవికి దరఖాస్తులు" అని పేర్కొనవలెను. షెడ్యూల్ తరగతుల/ జాతుల విషయంలో ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం ప్రయాణ ఖర్చులు చెల్లించబడును మిగతా వారు తమ స్వంత ఖర్చులతో పంపవలెనని తెలియజేస్తూ లో జరిగే వాకాంక్షలకు హాజరుకావలెను. అప్పర్ డివిజన్ గుమస్తాలకు రెండవ పత్రిక పరీక్ష: (1) జనరల్ ఇంగ్లీషు (సంగ్రహం) సమ్మరీలు వ్రాయుట లేఖలు వ్రాయుట మరియు డిక్షన్ ప్రశ్నలు పరీక్షకు సుమారు 2 1/2 గంటలు. (II) సాధారణ గణితము మరియు జనరల్ నాలెడ్జ్ 1 1/2 గంటలు.

లోవర్ డివిజన్ గుమస్తాల పరీక్ష:

(1) జనరల్ ఇంగ్లీషు మరియు జనరల్ నాలెడ్జ్ -2 గంటలు; (II) టైప్ - రైటింగ్ - 10 నిముషాలు. (వాకాంక్షిత తేదీని అభ్యర్థులకు విడిగా తెలియజేయబడును

అన్నివర్గాల కార్మికులకు కలిపి జాతీయ స్థాయిలో ఒకే వేజ్ బోర్డు

పెక్కు వేతన సంఘాలవల్ల చిక్కులు అధికమని బ్రజ్ మధోక్ వివరణ

కొత్తగూడెం, ఆగస్టు 19 (పి.టి.ఐ.) దేశంలో వివిధ వర్గాల కార్మికులకు వివిధ రకాల వేజ్‌బోర్డులు, వేతన సంఘాల ఏర్పాటువల్ల అనవసరపు చిక్కులు ఏర్పడ్డాయని అందువల్ల యీ వేజ్‌బోర్డు లన్నిటిని రద్దుచేసి అన్ని వర్గాల కార్మికులకు కలిపి జాతీయ స్థాయిలో ఒకే ఒక వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని ఖనిజ శాఖ మంత్రి శ్రీ బ్రజ్‌లాల్ మధోక్ అన్నారు.

గత శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పరిశ్రమలు, కార్మికుల రాల నిర్వహణలో కార్మికులకు సలహా ఇవ్వడానికి లాభాలలో పాలుకూడా పాటూ ఉండాలని శ్రీ మధోక్ అన్నారు. భారతదేశంలో ఎక్కడా ఇటీవలి కాలంలో అమలులో లేకపోవడం, శనివారం (ప్రభుత్వ రంగ పరిశ్రమలలోకూడా అట్టి పథకాలు (ప్రవేశ పెట్టడం పోవడం దురదృష్టకరమని శ్రీ మధోక్ అన్నారు.

కార్మికులందరికీ గృహవసతి ఏర్పాటు చేస్తే తప్ప పారిశ్రామిక శాంతి అనుమతించకూడదని ఆయన అన్నారు.

కార్మికులకు మంచి ఉద్యోగ సౌకర్యాలు వసతులు కల్పించడంలో కూడా (ప్రభుత్వ రంగ పరిశ్రమలు విఫలమైనాయని పారిశ్రామిక అశాంతికి కారణాలను గమనించి వెంటనే మార్పు జాతీయ కార్మిక విధానం రూపొందించడం అవసరమని శ్రీ మధోక్ అన్నారు.

'పేట్రియట్' పత్రికకు సాలుగేళ్ళలో 5 లక్షల విరాళాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ.) "పేట్రియట్" అనే పేరుతో ఢిల్లీ నుండి వెలువడే ఇంగ్లీషు దినపత్రిక 1963-64 మొదలు 1966-67 వరకు రాల న్యూస్‌లాలో మొత్తం రూ. 5,69,748 రూపాయిల విరాళాలు స్వీకరించినదని వేజ్ లోక్‌సభలో ఎంపీ వాణి శ్రీ మొరార్జీ దేశాయ్ ఎలియజేసారు.

శ్రీ ఎస్. కె. పంవారియా (ప్రశ్నకు సమాధానంగా శ్రీ మొరార్జీ దేశాయ్ పైవిధంగా తెలిపారు. ఆ (ప్రకటనకు విరాళాలు ఇచ్చిన దాతలు ఎవరో తెలుపవలసినదానికి దర్యాప్తు జరుగుతున్నదని, ఈ దశలో ఇంతకన్న ఎక్కువ వివరాలు తెలియచేయడం సాధ్య కాదని ఉపప్రధాని చెప్పారు.

"పేట్రియట్" పత్రికకు విరాళాలు ఇచ్చిన దాతలలో ఒక్కరి పేరు మాత్రమే ఇంతవరకు తెలిసినదని, ఆ దాత కేరాలీకు చెందిన శ్రీ దేవనారాయణ మిశ్రా అని, అయన 50 వేల రూపాయిల విరాళం ఇచ్చారని పేర్కొన్నారు.

అదే సంవత్సరాలకు చెందిన "లింక్" వారపత్రికకు 1960-1968 సంవత్సరాల మధ్యకాలంలో 12,600 రూపాయిల విరాళాలు వచ్చాయి. ఆ మొత్తాన్ని దరివిలా "పేట్రియట్" కాకుండా మార్చారు. "లింక్" వారపత్రికకు 1964 సంవత్సరంలో 1,96,600రూపాయిలు, 1966 సంవత్సరంలో లక్ష రూపాయిలు విరాళాలు లభించాయని ఉపప్రధాని చెప్పారు.

త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో శనివారం నాడు ఆంధ్ర మహిళాసభ హాలులో సితార్ వాద్య కచేరి నిర్వహించిన కార్తీ శేఖాది

సిరిసిల్ల సమితిలో రోడ్లనిర్మాణానికి 68 వేల మంజూరు

సిరిసిల్ల, ఆగస్టు 19

కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల పంచాయతి సమితి కార్యనిర్వాహక సమావేశం ఇటీవల శ్రీ ఎ. వి. రాజారెడ్డి పంచాయతి సమితి అధ్యక్షుని అధ్యక్షతన జరిగినది.

1967-68 సంవత్సరానికి వార్షిక పరిపాలనా నివేదికను సమావేశంలో ఆమోదించారు. గూడెం గ్రామముండ అప్పుమార్ గ్రామమునకు, జాడూర్ గ్రామముండి వెళ్ళూర్ గ్రామము వరకు రోడ్డు నిర్మాణానికి అరవై వేడువేల ఎనిమిది వందల రూపాయల మొత్తం మంజూరుచేసారు.

సమితి పరిధిలో ముగ్గురికంటే ఎక్కువ కార్యక్రమాలను వివరముగా సమీక్షించారు. 627 ఎకరాలలో పెంచబడిన వివిధ మొక్కలను పీకివేసి లక్ష్యాన్ని సాధించారు. ఇందులో 527 ఎకరాలలో ఐ.ఆర్.8 వరి గడ్డిని పండించేసారు. 240 బావులు (తవ్వబడ్డాయి) పూర్తయితే 281 బావులు(ఎత్తిన లక్ష్యాన్ని సాధించారు. ఇదే సమయములో 216 బావులుమరమ్మతుకు 190 బావులు మరమ్మతుచేసారు ఇదేవిధముగా 42విద్యుత్ మోటారు 208 ఆయిల్ ఇంజన్లను అమర్చడం లక్ష్యమైతే 111 సరియు 118 పరుపగా సాధించారు. స్వల్ప కాలిక పథకం క్రింద 846 వేల రూపాయలుమధ్య కాలిక ఋణాలనుండి క్రింద సరుపగా 68600 రూపాయలఖర్చుపెట్టి జీకేసారు.

చిన్న నీటిపారుదల, పశుపోషణ మరియు పంచాయతీలక్రింద తీసుకొన్న కార్యక్రమములనుకూడా సమీక్షించారు.

తుపాకీ కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, ఆగస్టు 19

మేడ్చల్ జాలూజాలోని హామీర్ పేట రేంజిలో ఆగస్టు 21, 22 వ తేదీలలో ఉదయం 8-30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తుపాకీ కాల్పుల అభ్యాసం జరుగుతుంది. సరిహద్దు రేఖ దిగువ పేర్కొన్న గ్రామాలు వుంటాయి. ఉప్పరపల్లి, హామీర్ పేట, బొమ్మరవనపేట, వున్నామడ పొన్నాల, అప్పరపల్లి, ఉదెపుర్ హుస్నాబాద్ పల్లి, బండిరాజపల్లి, కేశవాపూర్, తూముకుంట రామలింగంపల్లి, అంకిరెడిపల్లి, పోర్ గుట్ట, కీర్తి, రాయదారపల్లి, పంచరంపల్లి, ధర్మారం, తిమ్మాయిపల్లి, అంతాయిపల్లి, దోమసిపేట

రక్షణ పరిస్థితి వారి నిర్వహణలో వున్న కార్యాలయములలో నివసించే లేదా ఆడిట్ పార్టీలలోనైనా నివసించిన వ్యక్తులు, ఆడిట్, అకౌంట్స్ విభాగపువారు కాన్వాయ్ (ప్రభుత్వ వాహనాలు) సంబంధిత సమస్త (ప్రభుత్వశాఖ సిబ్బంది నిర్వహణలో విభజించిన అకౌంట్స్ అధికారి చేసినకు మార్పులడుగు. అకౌంటెంట్ జనరల్ పెయిమీద తమ దరఖాస్తులు పంపించగలరు వారు అవసరమైనప్పుడు దరఖాస్తులు పూరించి నిరాకరిస్తారు. పదవి మైన (వివరాలు తెలియెడల అయోగ్యతగా పరిగణించబడును (వాస్తవ పరిశీలన ఫలితాల గురించి వివిధమైన ఉత్తరప్రత్యుత్తరాలు జరుపకూడదు. గడువులలో అభ్యర్థులకు లభించి యెడల రిజర్వు చేయబడి వున్నవి. ఈ యెడల యీ ఖాళీలు బహిరంగ పోటీ ఎన్నికైన అభ్యర్థులను అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారి నిర్వహణలో వున్న కార్యాలయములలో నియమించి లేదా అపాయింట్ అకౌంటెంట్ జనరల్ ఒరిస్సా వారికి (పదవిని మాత్రమే పేర్కొనకూడదు) 17-9-68లోపు పంపవలెను, కవరు పైన "ఒరిస్సా అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో అప్పర్ డివిజన్/ లోవర్ డివిజన్ గుమస్తా పదవికి దరఖాస్తులు" అని పేర్కొనవలెను. షెడ్యూల్ తరగతుల/ జాతుల విషయంలో ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం ప్రయాణ ఖర్చులు చెల్లించబడును మిగతా వారు తమ స్వంత ఖర్చులతో పంపవలెనని తెలియజేస్తూ లో జరిగే వాకాంక్షలకు హాజరుకావలెను. అప్పర్ డివిజన్ గుమస్తాలకు రెండవ పత్రిక పరీక్ష: (1) జనరల్ ఇంగ్లీషు (సంగ్రహం) సమ్మరీలు వ్రాయుట లేఖలు వ్రాయుట మరియు డిక్షన్ ప్రశ్నలు పరీక్షకు సుమారు 2 1/2 గంటలు. (II) సాధారణ గణితము మరియు జనరల్ నాలెడ్జ్ 1 1/2 గంటలు.

లోవర్ డివిజన్ గుమస్తాల పరీక్ష:

(1) జనరల్ ఇంగ్లీషు మరియు జనరల్ నాలెడ్జ్ -2 గంటలు; (II) టైప్ - రైటింగ్ - 10 నిముషాలు. (వాకాంక్షిత తేదీని అభ్యర్థులకు విడిగా తెలియజేయబడును

davp: 665(23)/68

వరదల నివారణ చర్యలు

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఆగస్టు 19

డివిజనల్ వరద నివారణ కమిటి స్థానిక డిప్యూటీ కలెక్టరు ఆధ్వర్యములో సమావేశమై వరదలసమయములో జరిగే నష్టములకు ఆదరవేయవలసిన వివిధ పనులను గూర్చి చర్చించారు. శ్రీ పి. అప్పన్న స్థానిక డిప్యూటీ కలెక్టరు సమావేశానికి అధ్యక్షత వహించారు. వరదల సమయంలో రక్షణ, ఆరోగ్య తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మందులు సరఫరా మొదలగు నివారణ కార్యక్రమాలను చర్చించారు.

వరద సమయంలో నీటిమట్టం 16 అడుగులకు అడుగుకనే పరిస్థితి ఏర్పడినప్పుడు ఎన్నికలు ఎలా జరుగుతాయన్న అన్ని గ్రామాలకు వరద హెచ్చరికలు యిచ్చుటకున్న వరద బాధితులను శ్రీ రామ చంద్ర దేవస్థానం వారి ద్వారా ఉచిత భోజన సౌకర్యాలు చేసేదుకు (ప్రతిపాది చబడివుంది

వరదల సమయంలో తిండిగింజల సరఫరాకోసం సివిల్ డివిజనలో సుమారు 10 డిపోలను ఏర్పరచినట్టున్నవాటిద్వారా వరదల సమయంలో యించిన 500 క్వింటాలుల అహార పదార్థాలను సరఫరా చేయుటకును తగిన ఏర్పాటు చేయబడినవి.

వరదల సమయంలో ఆరోగ్య కార్యక్రమాలు తగినంత ఏర్పాటు చేయుటకు (ప్రతిపాది చబడినది. కలరా మొదలగు వరదల తరువాత వచ్చే వ్యాధులకు ముందుగానే టీకాలు వేయడం (పారంభించబడినది.

గరిష్ఠ పరిమితికి మించి ఉన్న భూమిస్వాధీనం రేపటినుండే ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 19 (యు.ఎన్.ఐ.) పి.టి.ఐ.

గరిష్ఠ పరిమితికి మించి అదనంగా ఉన్న వ్యవసాయభూములను స్వాధీనం చేసికోవడం (ప్రస్తుతఆర్థికసంవత్సరంలో రాష్ట్ర (ప్రభుత్వం (పారంభించనున్నది భూస్వామికి చెల్లించవలసిన పరిహారం ఇచ్చిన భూమిలేని పేదలకు ఈ భూములను కేటాయిస్తారు.

1961 ఫిబ్రవరినెలలో అమలుకు వచ్చిన వ్యవసాయభూముల గరిష్ఠ పరిమితి నిర్ణయ శాసనమునందలి స్వాధీనం చేసికోవడం (ప్రస్తుతఆర్థికసంవత్సరంలో రాష్ట్ర (ప్రభుత్వం (పారంభించి చివరన్నది భూస్వామికి చెల్లించవలసిన పరిహారం ఇచ్చిన భూమిలేని పేదలకు ఈ భూములను కేటాయిస్తారు.

1961 ఫిబ్రవరినెలలో అమలుకు వచ్చిన వ్యవసాయభూముల గరిష్ఠ పరిమితి నిర్ణయ శాసనమునందలి ఐదు గుంటల విస్తీర్ణములగలకుటుంబానికి కుటుంబ కనీ జాతికి బాలగుర్తించిన భూమి ఉండవచ్చును. కుటుంబకమతం పరిమితి అయ ఎకరాలమండి 72 ఎకరాల వరకు ఉండవచ్చు మన గుంటలు ఫలభాయ లభించగల మాగాణిభూమి అయితే ఆరెకరాలు మెట్టభూమి అయితే 72 ఎకరాలు, ఉండవచ్చును.

రాష్ట్రంలోని 776మండి భూస్వాములకు 20,457 ఎకరాల భూమి గరిష్ఠపరిమితిని మించి ఉన్నదని రాష్ట్ర (ప్రభుత్వం (ప్రకటించింది

భూస్వాములకు తగిన పరిహార నిలంగల్పతిలో (ప్రభుత్వ లేనందున ఈ అదనపు భూమిని స్వాధీనం చేసికొని తదని (ప్రభుత్వ (ప్రతినిధి చెప్పారు. పరిహారం చెల్లించడానికిగాను ఈ సంవత్సరం 16లక్షల రూపాయలు కేటాయించారు అదనంగా ఉన్న భూమినంతా స్వాధీనం చేసుకోవడ నికి 46లక్షలరూపాయలు అవసరమవుతాయని అంచనా వేసారు.

(ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని అవసరమున్న పేదల్లో పంచి అనుభవానికి స్వాధీనపరచి కేటాయించాలని (ప్రభుత్వం ఆదేశించింది.

అజ్ఞాతవ్యక్తికోసం పోలీసుల గాలింపు

కత్తిపోట్లకు గురైన వ్యక్తి జాడకూడా తెలియని స్థితి

హైదరాబాద్, ఆగస్టు 19 (పి.టి.ఐ.)

పదహారేళ్ళ అమ్మాయి పై అమానుషంగా అత్యాచారం జరిగినట్లుగా ఆమెను గమనించి వచ్చిన వ్యక్తిని కత్తితోపొడిచి ఆమె మాటవదిలిపెడదానికి కారణభూతుడైన వ్యక్తిని పట్టుకోవడంలో పోలీసులు ప్రయత్నాలు నేడు మూడవరోజున కూడా ఫలించలేదు.

కత్తిపోట్లకు గురైన వ్యక్తికూడా ఇంతవరకు పోలీసులకు దొరకలేదు. తనను అజ్ఞాతస్థలానికి తీసుకువెళ్ళిన జీపు డ్రైవరు నంబర్ ను అమ్మాయి పోలీసులకు తెలియచేసింది. కాని ఆనంబర్ కల జీపు మన రాష్ట్రంలో లేదు ఆ ఇరువురు వ్యక్తులకోసం తెలుసుకోవడానికి పోలీసులు తీవ్రప్రయత్నం చేస్తున్నారు.

ఇది ఇలా ఉండగా ఆ అమ్మాయికి ఇంకా మాటరాలేదు. గాంధీఆస్పత్రిలో ఆమెకు ఇంకా చికిత్స చేస్తున్నారు.

ఆ అమ్మాయి కేటి ఉదయం పోలీసులను తనపై అమానుషంగా దాడి జరిగిన ప్రదేశానికి తీసుకువెళ్ళినది.

గాయపడిన వ్యక్తి అయినా పోలీసులకు కలుసుకోవడం పోలీసులకు విస్మయాన్ని కలిగిస్తున్నది అమ్మాయి చెప్పినట్టు అవ్యక్తి తీవ్రంగా గాయపడి ఉన్నట్టయితే కనీసం ఆయన ఆచూకీ పోలీసులవద్దకువచ్చి ఉండవలసినది

అభివృద్ధి విషయాల ఉపసంఘసమావేశం

హైదరాబాద్ ఆగస్టు 19

ఆంధ్రప్రదేశ్ (ప్రాంతీయ సంఘం జూలై 26న జరిగిన నివేదించిన 1968వ సం. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా పాత్రం భూమిపన్ను సవరణ బిల్లును, అభివృద్ధి విషయాల ఉపసంఘం ఆగస్టు 30,31వ తేదీలలో పా. 8-10 గంటలమండి హైదరాబాదులోనిశాసన సభాభవనాలలోని కమిటి గదిలో సమావేశమై పరిశీలిస్తుంది.

(ప్రభుత్వ హామీల సంఘ సమావేశం

హైదరాబాద్ ఆగస్టు 19

(ప్రభుత్వ హామీల 1968-69కు సంబంధించిన సమీక్ష మరునటి సమావేశం హైదరాబాదు శాసనసభ భవనాలలో ఆగస్టు 30వ తేదీన ఉదయం 10 గంటలకు జరుగుతుంది. అదేరోజు సాయంత్రం మళ్ళీ సమావేశమవుతుంది. కూడా సంఘ సమావేశమవుతుంది.

యు. పి.లో పోలీసుల దౌర్జన్యాలపై రాజ్యసభలో ఆరోపణలు

న్యాయవిచారణ జరపాలని కాంగ్రెస్, (ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ.) ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఇటీవల పోలీసుల దుష్ప్రవర్తనకు సంబంధించిన ఆరోపణలపై స్వతంత్ర (ప్రతిపత్తి కలిగిన యంత్రాంగ ద్వారా దర్యాప్తు జరిపించాలని నేడు రాజ్యసభలో కాంగ్రెస్, (ప్రతిపక్షాలు గట్టిగా కోరారు.

పేదరాలైన ఒక స్త్రీపట్ల పోలీసులు అమానుషంగా (ప్రవర్తించి, ఆమెను నగ్నంగా వీధులో నడిపించారని శ్రీ రాజనారాయణ్ (ఎస్.ఎస్.పి.) ఆరోపించడానికి సంబంధించి ఆరోపించారు.

రాష్ట్ర (ప్రభుత్వం మంత్రి అందించినమాటాలాన్ని ఆధారం చేసుకొని, అంతర్గత హోంశాఖ సహాయ మంత్రి శ్రీ వి.కె. శుక్లా ఇటీవలి పోలీసుల (ప్రవర్తనకు సంబంధించి అతిశయమైన ఆరోపణరావడం, ఆ విషయము నిర్ణయించు (ప్రదర్శించిన ఉదాసీనత ఇందుకు ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకోవాలో (ప్రభుత్వ యోచిస్తుందని శ్రీ శుక్లా చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో మూడు పోస్టల్ బట్టల్యాపట్టణం, గోండా మరుదారులలోని ఛాత్రాగ్రామం లో పోలీసుల (ప్రవర్తనగురించి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ మరి 14 మంది సభ్యులు సావధాన తీర్మానం (ప్రతిపాదించారు.

బల్లియా పట్టణంలో ఈ నెల 15వ తేదిన మహావీర్ జయంతి సందర్భంగా జరిగిన ఊరేగింపుపై పోలీసులు నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపారని శ్రీ పాండే ఇరవై సభ్యులు విమర్శించారు. ఆ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కూడా వారు కోరారు.

న్యాయ విచారణ జరపాలన్న కోర్కెను సమర్థించిన వారిలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎం.వి. కృష్ణప్ప శ్రీ చంద్రశేఖర్ మిశ్రా వాదనలు శ్రీ ఎం.ఎ. అహ్మద్ ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ రాజనారాయణ్ జన సంఘ్ సభ్యుడు శ్రీ ఎస్.ఎస్. ఖండాలా ఉన్నారు

వివిధపార్టీలు యు.పి.గా సమర్పించిన మెమొరాండంలోకూడా ఆరోపించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

ఆ మెమొరాండాన్ని సంబంధించిన దిగా కేంద్రప్రభుత్వ (ప్రభుత్వాన్ని కోరుతుందని, ఈ విషయంగురించి (ప్రభుత్వం పరిశీలన జరుపుతుందని శ్రీ శుక్లా జవాబు చెప్పారు.

లాఖాగ్రామంలో పోలీసులు దౌర్జన్యంగా (ప్రవర్తించారని శ్రీ రాజనారాయణ్ ఆరోపించారు.

కొందరుబాలికలపట్ల అసభ్యంగా (ప్రవర్తించిన పోలీసు ఆన్ స్పెక్టర్ పోలీసుపై గ్రామస్థులు దాడి చేసినందువల్ల అక్కడ పోలీసులు కాల్పులు జరిపారని శ్రీ పాండే అన్నారు.

ఈ ఘటనపై మేజస్ట్రేటు దర్యాప్తు జరుపుతున్నారని శ్రీ శుక్లా చెప్పారు దర్యాప్తు జరిపిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ ఘటనపై మేజస్ట్రేటు దర్యాప్తు జరుపుతున్నారని ఆయన చెప్పారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత దర్యాప్తు జరిపిన మేజస్ట్రేటు నివేదిక త్వరలో అందగలదని ఆశిస్తున్నామని, నివేదిక అందిన తర్వాత మూడుమాసాలలో నిర్ణయానికి రాగలమని మంత్రి చెప్పారు. అలోగా శ్రీ రాజనారాయణ్ ఆరోపణ నిజానిజాలు ఏమేమిటో తెలుసుకోగలమని శ్రీ శుక్లా అన్నారు.

మద్రాసులో బౌద్ధరాహుల భద్రతకు ఏర్పాటు

విధాన పరిషత్తులో ముఖ్యమంత్రి అన్నాదురై హామీ

మద్రాసు: ఆగస్టు 19 (యు.ఎన్.ఐ.)

మద్రాసు రాష్ట్రంలో నివసిస్తున్న బౌద్ధరాహులకు తగిన భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి శ్రీ సి.ఎన్. అన్నాదురై వేదువిధాన పరిషత్‌లో చెప్పారు.

తమకు "లెదర్ పుల్లలో నివసిస్తున్న ఉన్నత రాహులు" నివసిస్తున్నారని కొందరు రాష్ట్రానికి ఫిర్యాదులు చేశారని ఈ ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను ఆదేశించామని అయన చెప్పారు.

ఈ విషయంలో రాజసాహెబ్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కూడా తగిన లేఖ వ్రాశారని, ఈ ఫిర్యాదులను పరిశీలించాలని అయనకు కూడా హామీ ఇచ్చానని శ్రీ అన్నాదురై చెప్పారు.

రాష్ట్రంలోని లాపుడుల్లో మెయిరాజా ఒక్కరే మాత్రమే పరిస్థితిలో ఉన్నారు. అయనకు కేంద్ర (ప్రభుత్వం సుమారు 2,66, 500 రూపాయలు భరణంగా చెల్లిస్తున్నదని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

రాజా కుటుంబ సభ్యులకు, అస్థానం, ఉద్యోగులకు వెంటనే వెళ్ళిపోవలసిందిగా ఆదేశించామని, ఎటికి రాష్ట్ర (ప్రభుత్వం సుమారు 64,500 రూపాయలవరకు చెల్లిస్తున్నదని అయన చెప్పారు.

ఆర్కాటు యువరాజుకు అయన కుటుంబానికి కేంద్ర (ప్రభుత్వం సుమారు రూ. 2 లక్షల వరకు పెన్షన్ చెల్లిస్తున్నదనికూడా శ్రీ అన్నాదురై చెప్పారు.

యు. పి. గవర్నరు నగరానికి రాక

యు. పి గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి 28వ తేదీ సా. 2-55 గంటలకు ఢిల్లీ నుండి విమానంలో హైదరాబాదు వస్తారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సమావేశాలలో పాల్గొంటారు. ఆగస్టు 28వ తేదీ సా 4-20 గంటలకు విమానంలో ఢిల్లీ వెళ్తారు

అంజలి
రోజూ ఉదయం 10-30 ఆట
అగ్గిబరాట
ఎన్. టి. రామారావు, రాజశ్రీ
రేట్లు: 0-60, 1-00, 1-40, 1-80

ఆఖరు 2 రోజులు మాత్రమే
ఈ చిత్రాన్ని చూడుటకు ఆఖరుఅవకాశం

దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-30 6-00 9-30
చంద్రకాంత్ - రాయచూర్
—సంగీత (పై) లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి
2వ వారం
కారకరామా పిక్చర్స్
శ్రీ కృష్ణావతారం
ఎన్. టి. రామారావు, దేవిక, శాంచన, రామకృష్ణ, ఎల్. విజయలక్ష్మి.
అప్సర - లాల్ దర్వాజ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30

TIVOLI
TODAY & SHOWS
6.30 & 9.30 PM
ఆగస్టు 23వ తేదీన విడుదల
పాఠకులలవారు ప్రత్యేక తగ్గింపుఆటలకు మే నేజిమెంటుతో సంప్రదించవలెను

ఆఖరు 3 రోజులు
"THE WAY WEST"

నేడే చూడండి! నేడే చూడండి!!



అశోక్ హైదరాబాద్ | చిత్రాణి సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
—అనిల్ (ప్రకాశ్, నవయుగ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!



దిల్‌షాద్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్ | రామా వరంగల్
రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

బ్రహ్మాండమైన 8వ సంవత్సరోత్సవం

ప్రకాశ్ హైదరాబాద్ | రీగల్ హైదరాబాద్ | ఆషా హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్
పరియు నవీన్ వరంగల్ | విజయ నిజామాబాద్ | సుందర్ ఖమ్మం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఉప ప్రధానికి కార్యదర్శిగా ఉంటూ ప్రైవేటు కంపెనీ ఉద్యోగం కొనసాగింపు

కాంతిలాల్ ఆర్జనలపై లోక్‌సభలో మొరార్జీదేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

ప్రత్యేకవైపు తనకు అంతరంగిక గౌరవ కార్యదర్శిగా ఉంటూనే మరోవైపున డోడ్సాల్ కంపెనీ నుండి నెలకు 2059 రూపాయల చొప్పున తన కుమారుడు శ్రీ కాంతిలాల్ దేశాయ్ జీతం తీసుకున్నమాట నిజమేనని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు ఒప్పుకున్నారు.

అయితే 1964 జూన్ తరువాత ఆ కంపెనీ వారకు కొనుగోలుకు ఎవరికైనా ఆర్డర్లు ఇప్పించడం కానీ, ఇతర వ్యాపార కార్యకలాపాలలో పాల్గొనడం కానీ జరగడం లేదని శ్రీ మొరార్జీ చెప్పారు.

శ్రీ లోకేంద్రదూ ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో శ్రీ మొరార్జీ పై విధంగా తెలిపారు.

ఆ కంపెనీలో ఉద్యోగం విరమించుకుంటే అరువేలల ముందుగా నోటీసు ఇవ్వవలసి ఉన్నదని. ఆ కంపెనీకి వ్యాపారం చేసిపెట్టే సంకల్పం తనకు లేదని 1964 జూన్‌లో శ్రీకాంతిలాల్ ఆ కంపెనీకి తెలిపారని శ్రీమధులిమాయే ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉపప్రధాని చెప్పారు.

ఆ తరువాత ఉభయులు, (కంపెనీ వారు కాంతిలాల్) కూర్చొని మాట్లాడుకున్నారు ఉద్యోగవిరమణకై ఇచ్చిన నోటీసును గడువు 1964 అక్టోబరు నుండి ప్రారంభంకావాలని ఉభయులూ అంగీకారానికివచ్చినట్టు కనిపిస్తున్నదని ఆయన చెప్పారు.

1964 జూన్‌కూ, 1968 ఏప్రిల్ కూ మధ్యలో శ్రీ కాంతిలాల్ ఆ కంపెనీలో పనిచేయడం మానివేసారా అనీ, ఉద్యోగ విరమణవల్ల చెక్కుకో లాభాల క్రింద కంపెనీ నుండి ఆయనకు అప్పుడు డబ్బుముట్టాయా అనీ అడిగిన ప్రశ్నలకు "అవు"నని శ్రీ దేశాయ్ సమాధానమిచ్చారు.

నెల జీతంగా 2059 రూపాయలు, 1964-65వ ఆర్థిక సంవత్సరంలో కమీషనుగా 26, 25వ రూపాయలూ శ్రీ కాంతిలాల్ తీసుకున్నట్టు మొరార్జీ చెప్పారు.

శ్రీ కాంతిలాల్ జీతం, కమీషన్ మొదలైన వాటికి సంబంధించి ఆ కంపెనీ అందజేసిన సమాచారాన్ని శ్రీ మొరార్జీ సభకు సమర్పించారు.

ఆ కంపెనీ ప్రకటన ప్రకారం 1964-65 లో సెల్స్ డైరెక్టర్ గా పనిచేసిన కాంతిలాల్ కు 24,600 రూపాయలు వేతనంగాలభించినది. 1965-66 లో సెల్స్ డైరెక్టర్ వేతనం ఆ ప్రకటనలో చూపారుఅయితే 1965-67లో 24,600 రూపాయలు చెల్లించినట్టు ఉన్నది. ఏ హోదాలో ఉన్న వ్యక్తికి అది చెల్లించారనేది స్పష్టంగా లేదు.

రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల ప్రదర్శనపై లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

కేంద్రంతో సమానంగా కరువుభత్యం కోసం పోరుతున్న రాష్ట్రప్రభుత్వాల సిబ్బంది ప్రదర్శనను గురించి నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. ఎమ్. బెన్నీ ప్రస్తావించారు.

అసలు ప్రశ్నతో సంబంధంలేని విషయాలను గురించి ప్రస్తావించవద్దని సభాధ్యక్షుడు చెబుతున్నప్పటికీ శ్రీ బెన్నీ పట్టి చుకొనకుండా. "ప్రదర్శనలు పార్లమెంట్ ఎదుట ప్రదర్శనలు చేయకుండా నిషేధించారనీ, కృష్ణ "శవపేటిక" వద్దకు వెళ్లవలసిందని ప్రదర్శకులను కోరారనీ చెప్పారు.

ప్రధాన మంత్రి ఆర్థిక మంత్రి ఉద్యోగుల ప్రతినిధులకు ఇంటర్వ్యూలు ఇస్తారా? లేక వారి డిమాండ్లపై సభలో ప్రకటన చేస్తారా? అని ఆయన అడిగారు.

తనను ఇంటర్వ్యూ ఇవ్వమని ఎవరూ అడగ లేదని ఆదేశాయి అన్నారు.

అంతకుముందు శ్రీ రామావతార్ ప్రశ్నకుసమాధానమిస్తూ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఉన్నంత మాత్రాన కార్యనిర్వాహక యావత్తు కేంద్రప్రభుత్వంపై ఉండదని శ్రీ దేశాయ్ అన్నారు.

వివిధ రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగుల ప్రదర్శనపై సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీదేశాయ్ పై విధంగా అన్నారు రాష్ట్ర ప్రభుత్వ పరిధులకు లోబడి మాత్రమే మేము కార్యక్రమాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

కాంగ్రెసు, కాంగ్రెసేతర ప్రభుత్వాల మధ్య విచక్షణ చూపిస్తున్నారనే ఆరోపణను శ్రీ దేశాయ్ ఖండించారు. కేంద్రం కేటాయించిన తన కార్యక్రమాలు ఇవ్వడంలో వివక్ష రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహాయంచేయడం లేదని ఆయన వివరించారు.

ఈజిప్ట్ విమానం సముద్రంలో కూలి 40మంది మృతి

కైరో, ఆగస్టు 19 (రాయిటర్)

కైరో నుండి డమాస్కస్‌కు వెళ్తున్న అరబ్ ఎయిర్ లైన్స్ విమానం ఒకటి నిన్న మధ్యధరా సముద్రంలో కూలిపోయింది. ఆ విమానంలోఉన్న 40 మంది మరణించారనిభావిస్తున్నారు పోర్ట్ సయ్యద్‌కు సుమారు 110 మైళ్ళదూరాన అదికూలిపోయింది.

సముద్రంలో గాలించిన బ్రిటిష్ విమానానికి సైప్రస్‌కు వందమైళ్ళదూరాన ఆవిమాన శిథిలాలు కనిపించాయని, 12 మంది దేహాలుకూడా కనిపించాయని బ్రిటిష్ వైమానిక దళ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆ విమానంలోఉన్న వారందరూ అరబ్ దేశస్థులే

ఆవిమానం కూలిపోయిన ప్రదేశానికి సహాయక నౌకలు వెళ్తున్నాయని సైప్రస్‌నుండి వర్తమానం చేరింది.

రాగితిగల చోరీ

హైదరాబాద్, ఆగస్టు 19

పూదూర్, ఉప్పల్ సమీపంలో ఎవరో కమ్యూనిస్టు సేవకు తిగెలు తెగకొట్టి, రాగితిగలు అపహరించిన కారణంగా రైల్వే ప్రయోజనాలకు దూరప్రదేశాలమధ్య కమ్యూనికేషన్ సౌకర్యాలకు విఘాతం కలిగిందని నగరంలోని ఆంధ్ర మాన్యుఫాక్చరింగ్ అండ్ మార్కెటింగ్ జనరల్ పబ్లికేషన్స్ ప్రకటనలో తెలియచేశారు.

4వ ప్రణాళికలో మరో ఉక్కుఫ్యాక్టరీ ఇప్పటికీ అనిశ్చితం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

జరుగబోవు ప్రణాళికాకాలంలో ఉక్కు అవసరాలను నిర్ధారణ చేసిన పిమ్మటనే, సేలం ఉక్కుఫ్యాక్టరీని ఆ ప్రణాళికలో చేర్చే విషయమై ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదని గనులు ఉక్కు పరిశ్రమశాఖ సహాయమంత్రి శ్రీ పి. సి. సేఠి నేడు రాజ్యసభలో తెలిపారు.

శ్రీతిలాయ్ విల్లాలన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, జరుగబోవు ప్రణాళికలో ఉక్కుఅవసరాలను గురించి అర్థిక సంస్థలతో జాతీయ మండలి పరిశీలన ప్రారంభించినదని మంత్రి అన్నారు. ఆ పరిశీలన నివేదికను పరిశీలించిన పిమ్మట ప్రణాళికా సంఘానికి తమ ప్రతిపాదనలను అందజేయగలమని ఆయన వివరించారు.

మంత్రి ఇంకా యిలా అన్నారు: పరిశ్రమ స్థాపనకు లైసెన్స్ కోసం మద్రాసు ప్రభుత్వం నుండి దరఖాస్తు అందినది జరుగబోవు ప్రణాళికలో ఉక్కు అవసరాలు ఎంతమేరకు ఉండగలవనే దానిపై సమస్య. ఏ రకమైన ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలు అవసరమవుతాయి. వాటికి తగిన స్థలం ఏది మొదలైన క్లిష్ట సమస్యలన్నీ దానిలో ఇమిడి ఉన్నాయి ఈ విషయాలన్నిటిని పరిశీలించవలసి ఉన్నది.

సేలం ఉక్కు ఫ్యాక్టరీ సమస్య "సున్నితమైన విషాదగాథ" అని శ్రీ తిలాయ్‌విల్లాలన్ అన్నారు. నలుగురు మంత్రులు వచ్చారు వెళ్ళారు హామీ ఇస్తూ వచ్చారు. తదుపరి నిరాశ కలిగిస్తూ వచ్చారు

ఈ విషయంపై తుదినిర్ణయం ఎప్పుడు గైకొంటారని ఆయన సూటిగా ప్రశ్నించారు.

కాశ్మీర్ చట్టంపై సుప్రీమ్ కోర్టు ఫుల్ బెంచి పరిశీలన రద్దు

సమస్య రాజ్యాంగ వ్యవహారాల బెంచికి అప్పగింత

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (పి.టి.ఐ)

జమ్మూ-కాశ్మీర్ ప్రెసిడెంట్ రిజిస్ట్రేషన్ ఎక్ట్ లోని 13 (ఎ) నిబంధన చెల్లుబాటు విషయమై 11 మంది న్యాయమూర్తులతో కూడిన ఫుల్ బెంచి పరిశీలించే విచారణను రద్దు చేసారు.

ఈ వ్యవహారాన్ని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ సవరణల బెంచి పునఃపరిశీలిస్తుంది.

ఆకాశవాణి
బుధవారం
21-8-1968

హైదరాబాద్-ఎ
89.42 మీ (3355 కిలోసైకిళ్)
62.50 మీ (4800 కిలోసైకిళ్)
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసైకిళ్)
ఉ: 8-00 నుండి 8-30 వరకు
30.86 మీ (9720 కిలోసైకిళ్)
ఉ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-30 నుండి 2-30 వరకు
62-50 మీ (4800 కిలోసైకిళ్)
సా: 6-55 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-30 వందేమాతరం. మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 అంగములో వార్తలు 6-45 భక్తి రంజని సంప్రదాయ కీర్తనలు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎ.ఎమ్. మాణిక్యవీణ: వీణ 7-45 సంగీత రసం 7-55 మాతృముత్తావళి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాఠాల పావిత్రి 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.
మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి
12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పాఠశాల వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమము (హైదరాబాదు, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట 7-30 చిత్రసీమ 7-45 విద్య ఉద్యోగాలు సమాచారం 8-00 ప్రసంగం తొలకరి పులకలు వాటిక 8-30 ఎ.ఎమ్. మాణిక్యవీణ వీణ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 లలిత సంగీతం: జి. విజయలక్ష్మి 10-00 పాఠాల పావిత్రి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన. అనగణమన. ప్రసార సమాప్తి.

కడప
888.8 మీ 340 కిలోసైకిళ్
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

శనివారములు మాత్రము
సా: 5-55 నుండి రాత్రి 11-10 వరకు

విశాఖపట్నం
822.6 మీ 365 కిలోసైకిళ్
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి
288 మీ (1060 కిలోసైకిళ్)
మ: 12-00 చిత్రపటానే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మగం సంగీత 2-30 ఉపాఖ్యాన ఉన్నతపాఠశాలలకు ఉర్దూ 2-50 మగం సంగీత ఉపాఖ్యాన 3-00 ప్రసార సమాప్తి
రా: 7-30 అంతోని మాత్యూస్ 8-30 మగం సంగీత 9-00 చిత్రపటి పెళ్ళి 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 అనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీ (840 కిలోసైకిళ్)
సా: 6-00 వందేమాతరం, తులోదయం. ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముత్తావళి 6-50 పాలం పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాదు వార్తలు 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.
మ: 11-45 ఉన్నతపాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి
12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పాఠశాల వార్తలు 6-15 వాద్యబృందము 6-30 మధుపన్ హిందీలో కార్యక్రమము 6-45 వెలుగుపాట 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతము 7-45 వాద్యబృందగీతం 8-00 తొలకరి పులకలు వాటిక 8-30 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 లలిత సంగీత ఎమ్. వి. భాగవతార్ 10-00 జి. కె. సుబ్రహ్మణ్యం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 అనగణమన. ప్రసార సమాప్తి.

రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బంది కోర్కెలకు సమ్మతించకపోతే దేశవ్యాప్తంగా ప్రజాఉద్యమం

ఢిల్లీలో నాయకుల హెచ్చరిక: వివిధ రాష్ట్రాల నుండి వెళ్ళిన 2వేల మంది ఊరేగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 యు. ఎన్. ఐ

వివిధ రాష్ట్రప్రభుత్వాల సిబ్బందికి పరిపాలనలో రెండువేలమంది ఉద్యోగులు తమ కోర్కెలను నిర్దేశం గతంగా వ్యక్తపరచుటకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చే నిమిత్తం నేడిక్కడ ప్రదర్శన జరిపారు.

సిబ్బంది కోర్కెలకు పరిష్కారం అగీకరించనిచో దేశవ్యాప్త పర్యవసాన ఉద్యమం "ప్రారంభించగలమని వక్తలు హెచ్చరికలు చేశారు.

రంగురంగుల ప్లేకార్డులపై తమ మాతృభాషలలో నినాదాలు ప్రదర్శించి ఉద్యోగులు తమతమ మాతృభాషలో నినాదాలు చేసారు.

రాష్ట్రప్రభుత్వాల సిబ్బంది అఖిల భారత సమాఖ్య నాయకత్వాన యీ ఊరేగింపు జరిగినది.

మధ్యాహ్న విరామం సందర్భంగా కార్యాలయాలకు పోవుటకు వచ్చిన వేలాది ఉద్యోగులు వీధులవెంట నిలబడి ఊరేగింపును తిలకించారు.

ఊరేగింపు చోటీక్లబ్ ఆవరణలోకి చేరుకోగా, అక్కడ బహిరంగ సభజరిగినది అప్పటికే వందలాదిగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు అక్కడికి వచ్చారు.

పలువురు పార్లమెంటు సభ్యులు సిబ్బంది సంఘాలు అఖిలభారత రైల్వే యూనియన్లు నాయకులు సభలోపాల్గొన్నారు.

ధరలపెరుగుదలకు పరిమితి మేరకు పరిహారంతో కరువుభత్యం చెల్లించేందుకు జాతీయ విధానం, జాతీయ స్థాయిలో కనీస వేతనం నిర్ణయం, రిటైర్మెంటు నిబంధనల సంపూర్ణ కార్మికోద్యమ హక్కులు అరెస్టు చేసిన యూనియన్ కార్యకర్తల విడుదల యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించుతో పాటు సస్పెండ్ చేసిన ఉద్యోగులను తిరిగి నియమించడం మొదలైన ఉద్యోగుల కోర్కెలలో ముఖ్యమైనవి.

నగరంలో మరో బి. ఇ. డి. కాలేజీ ఏర్పాటుయత్నాలు

హైదరాబాద్, ఆగస్టు 19

రాష్ట్రంలో విద్యా సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధన లక్ష్యంతో నవభారత విద్యా సంఘం అనే నూతన సంస్థను ఇటీవల ఏర్పాటు చేసారు.

ప్రభుత్వం, యూనివర్శిటీ అనుమతిచిన పత్రం లో నగరం లో ఈ సంవత్సరమే ఒక బి. ఇ. డి. కాలేజీ గా కాలేజీ ఏర్పాటు చేయాలని మలక్‌పేట అంధ్రా బ్యాంక్ కాలనీలోను నల్లకుంటలోను రెండు ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు ఏర్పాటు చేయాలని యీ సంఘం నిర్ణయించినది.

శ్రీ వి. బి. చౌదరి యీ సంస్థ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. ప్రకాశరావు కార్యదర్శి శ్రీ జి. రాధాకృష్ణ డి. పద్మరెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీయుతులు వి. వెంకటేశ్వర్లు ప్రధానవందం ఎన్. కృష్ణమూర్తి ఎం. రామకృష్ణారావు సభ్యులు.

పీచు సరకుల ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 19

పీచుతో తయారైన సరకులపై ఏడిసూడిపి ఎగుమతి సుంకాన్ని రద్దు చేయటం వల్లనూ కొబ్బరి బ్రాంచ్ పై సుంకాన్ని 25 శాతం నుంచి 15 శాతానికి తగ్గించటం వల్లనూ, వాటి ఎగుమతులు బాగా పెరిగాయి 1968 ఏప్రిల్-జూన్ నెలల కాలంలో 1,00,323 క్వింటాళ్లు బ్రాంచ్ ఎగుమతి అయింది. 1967 ఏప్రిల్-జూన్ నెలల ఎగుమతి కంటే ఇది 21.3 శాతం ఎక్కువ. ఈ పరకు నిలువకూడా 1967 లో క్వింటాలు ఒకటికి రూ 194 14 ఉండేదల్లా ఈ యేడు రూ 204-37కు పెరిగింది.

ఇక, పీచుతో తయారైన వరుకులు, నిరుటికంటే ఈ ఆర్థికసంవత్సరంమొదటి మూడు నెలల్లోనూ 8.8 శాతం హెచ్చుగా ఎగుమతి అయినాయి ఈ యేడు ఏప్రిల్-జూన్ నెలల మధ్య కాలంలో 48,154 క్వింటాళ్ల వరుకులు ఎగుమతి అయినాయి. వీటి విలువ కూడా క్వింటాలు ఒకటికి 8 రూపాయలు పెరిగింది.

భద్రాచలంలో ధరలు పెరుగుదల

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఆగస్టు 19

వర్షాభావంవల్ల వర్షపాత పరిస్థితుల దృష్ట్యా స్థానికంగాయున్న మార్కెట్లలోని సరకులధర జానాటికి పెరిగిపోతూయున్నవి. మార్కెట్లలో బియ్యం ధర 90 నయాపైసలుండి రూ 1.8 నయాపైసలు వరకు పెరిగింది.

తక్కిన సరకులధరకూడా జానాటికి పెరుగుతూ యింకా పెరిగి సామాన్య వినియోగానికి కొనలేని పరిస్థితి ఏర్పడుతోంది

రాజేశ్వర్ - సికింద్రాబాద్
నేడే చూడండి
ఉదయం 10-30 గం॥
స్వర్గసీమ
(రంగుల చిత్రం)
కా॥ వారాయణరావు నాగయ్య, భానుమతి నాగేశ్వర

కమల్ - హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-00 గం.
మంచిమనిషి
కా॥ ఎన్. టి. రామారావు అగ్గయ్య, పద్మనాభం, జమున, గీతాంజలి నాగేశ్వర

నేడే చూడండి!
చక్రవర్తి చిత్రం
సుడిగుండాలు
నిజజీవితంలో జరిగిన ఆదుర్తి సుబ్బారావు

బసంత్ - హైదరాబాద్
ప్రసాద్ - ఖమ్మంమెట్
రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!
అజీర్ణమూల్యంవంటి ఉత్తమ సాంఘిక చిత్రం



కమల్ హైదరాబాద్ | లిబర్టీ బషీర్ బాగ్ | నటరాజ్ సికింద్రాబాద్ | సరోజ్ వరంగల్
రోజూ 3 ఆటలు 2-45, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!



కాంతారావు, రాజశ్రీ, రాజనాల, రామకృష్ణ, బాబీ బాలు
సాగర్ - హైదరాబాద్ | అలంకార్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-00 6 10, 9-30 రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మోహన్ - నిజామాబాద్

నేడే చూడండి! నేడే చూడండి!!
మురుగ ఫిల్మ్స్
జీవితబంధం
దర్శకత్వం: ఎమ్. ఎస్. గోపీనాథ్
సంగీతం: ఘంటసాల



కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల, గీతాంజలి, సూర్యకాంతం, చలం, శోభన్ బాబు.
అజంతా - సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30
సిటీటాకీస్ - రాయచూర్
— శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press 46 Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nanda gopal L.M.E.E. Editor: Gora Sastry.